# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 24, జూన్ 2024 | 16 పేజీలు


## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సిరిసిల్ల కలెక్టర్



మల్యాల, ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని ఆదివారం సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దర్శించుకున్నారు.

2లో...

## రసాయనాలతో మాగబెడుతున్న పండ్లు



2 లో..

- పండ్ల పక్వానికి రసాయనాలు
- అంతా విష తుల్యం - విషపూరిత పండ్లు
- దగ దగా లోన విషపూరితం అరటిపై పాన్ ఇథిలిన్
- సపోటా, బొప్పాయిల్లో కార్బైడ్ రసాయనాలు
- ప్రజల ఆరోగ్యంతో మాకేంటి పని..?
- ధనార్జనే ధ్యేయంగా వ్యాపారులు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు ఏదో ఒక పండు తీసుకోవాలని డాక్టర్లు చెబుతుండగా ఆ పండ్లు పాకానికి రావడానికి రసయానాలు కలపడంతో అనారోగ్యం పాలు కావడానికి ఎంతగానో అవకాశాలు ఉన్నాయి.పండ్ల వ్యాపారాలు నిర్వహించేవారు లక్షల రూపాయలు పండ్లవ్యాపారం జోరు అందుకుంది. పండ్లు శరీర ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయో మగ్గబెట్టిన పండ్లను తింటే అంతే చేటు చేస్తాయని వైద్యులు చెప్పకనే చెబుతున్నారు.అయితే జగిత్యాల జిల్లాలో వ్యాపారుల్లో కక్కుర్తి వ్యవహారంతో స్వచ్ఛమైన పండ్లు మాత్రం అందుబాటులో లేకుండా పోతున్నాయి.




## వేములవాడ ఆలయ, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



- వేగవంతంగా భక్తులకు దర్శనమయ్యేందుకు చర్యలు
- బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయాలి
- మూలవాగుపై వంతెన పనులు చేపట్టాలి
- కోడెల సంరక్షణకు ఏర్పాట్లు చేయాలి
- రోడ్ల విస్తరణ పనులు త్వరగా మొదలు పెట్టాలి
- సమీక్షలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ , ప్రభాతవార్త: వేములవాడ రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.

16లో...



## రూ. 150 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు

- రామగుండంను సుందరంగా తీర్చిదిద్దుతా
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్



16లో...

గోదావరిఖని, ప్రభాతవార్త : రామగుండం నియోజక వర్గంలోని గోదావరిఖని పట్టణాన్ని 150 కోట్ల రూపాయల వ్యయంతో మరింత అభివృద్ధి చేసి సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు.




# రసాయనాలతో మాగబెడుతున్న పండ్లు

మొదటి పేజ తరువాయి...

కాయలు పక్వానికి రాకముందే కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో మాగబెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎవరైనా అనారోగ్యానికి గురై వైద్యుడు దగ్గరికి వెళ్తే మందులు తీసుకోవడంతో పాటు తాజా పండ్లు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సలహా ఇస్తున్నారు.దీంతో చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు పోషకాలు ఉన్న పండ్లను కొనుగోలు చేసి తింటున్నారు.ఆ పండ్లు వారిని మరింత అనారోగ్యానికి గురిచేసే పరిస్థితి నేడు నెలకొంది.పండ్లు విషపూరితంగా మారాయి.కొందరు వ్యాపారులు అధిక లాభాలకు ఆశపడి పక్వానికి రాకముందే పండ్లను తీసుకువచ్చి దానికి రసాయనిక మందులలో మంచి ఎసిలో పెట్టేస్తున్నారు.అవి కేవలం 24 గంటల్లో రసాయనిక విష పదార్థమైన కార్బైట్ ద్వారా తాజాదనం ఉట్టిపడేలా చేస్తున్నారు.ఇక ఎంత పచ్చి అరటిపండు అయినా మెరిసేలా కనిపించేలా చేస్తుంది.అరటి ద్రాక్ష బొప్పాయి సపోటా తదితర పండ్లపై ఎక్కువగా ఈ ప్రయోగాలు కొనసాగిస్తున్నారు.మొన్న ఏప్రిల్ మే సీజన్లో మామిడి కాయలు పక్వానికి రావడం కోసం కార్బైట్ను ఎంతగానో వాడారు.సంబంధిత అధికారులు మాత్రం ఏనాడు తనిఖీలు చేయలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొందరు దనాశతో వివిధ రకాల పండ్లను కృత్రిమ పద్ధతుల్లో మగ్గబెడుతూ వాటికి రసాయనాలు జోడిస్తున్నారు.దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో పాటు వ్యాపారులపై కన్నెత్తి చూడకపోవడంతో రసాయన పండ్ల జగిత్యాల జిల్లాలో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.అత్యంత ప్రమాదకర కాల్షియం కార్బైట్తో పాటు ఇతిలిసల్ఫర్ రసాయనాలను ఈ పండ్లు ముగించేందుకు వినియోగిస్తున్నారు.దీంతో ఈ పండ్లు ఉన్న పోషకాలు మన శరీరంలో కరగడమే కాకుండా అవి విషపూరితమవుతున్నాయి.ప్రత్యేకంగా అరటిపండ్లు మగ్గించేందుకు ఇతిలిన్ అనే రసాయనాన్ని వినియోగిస్తున్నారు.పోషకాలు ఇచ్చే అరటి కనిపిస్తే చాలు కొనేస్తాం నోటి నుండి నీళ్లు ఊరే యాపిల్ కమల సపోటా బొప్పాయి తదితర పండ్లు




కనిపిస్తే చాలు ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా కొనేస్తాం కానీ ఈ పండ్ల వెనుకదాగిన కాలకూట విషయం ఆరోగ్యాలను హరిస్తుంది.సహజసిద్దంగా ఉండాల్సిన వాటిని 24 గంటల్లో రసాయనాలతో మాగబెడుతున్న పండ్లు రసాయనాలతో కృత్రిమంగా మగ్గబెట్టి కొందరు వ్యాపారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు జరిపి అడ్డుకట్ట వేయకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది.చైనా నుంచి దొడ్డి దారిన పండ్లు సరఫరా అవుతున్న చూడకపోవడం పలు అనుమానాలు వస్తున్నా ఈ విష రసాయనాల ద్వారా మగ్గించిన పండ్లను వల్ల కలిగే దుష్పరిణామాలపై ఇప్పటికైనా అధికారులు దృష్టిపెట్టి వివిధ రసాయనాలతో పండ్లను పక్వానికి రాకముందే తెంపి కాల్షియం కార్బన్ వంటి రసాయనాలతో మాగబెతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని పలువురు వైద్యులు ప్రజలు కోరుతున్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సిరిసిల్ల కలెక్టర్



మొదటి పేజ తరువాయి...

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ కు స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి కి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో అంజయ్య, సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ, శ్రీనివాస్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాణిక్య పూర్‌లో అంబేద్కర్ ఆవిష్కరణ సభ





- రాజ్యాంగంపైన మతాన్ని గెలువనివ్వద్దు - త్వరలోనే మెగా డీఎస్సీ: మంత్రి పొన్నం
- బీసీకి సీఎం అవకాశం వస్తే మొదటి వ్యక్తి పొన్నం: జెడ్పీ చైర్మన్ సుధీర్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:** రాజ్యాంగంపైన మతాన్ని గెలువనివ్వద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మాణిక్యాపూర్ అంబేద్కర్ సంఘం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆలోచన విధానాలు ఒడ్డబెట్టిన వ్యక్తినని అన్నారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని, రాజ్యాంగ రక్షకు పోరాడుతున్న వారికి హృదయపూర్వక నమస్కారాలు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు మంచి విద్యను అందించేందుకు కృసి చేయాలని ప్రభుత్వ పాఠశాలను ఆధునికరించేందుకు రూ.1100 కోట్ల నిధులు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందేలా చూసామని, త్వరలోనే మెగా డిఎస్సి వెల్లడిస్తామని అన్నారు. ప్రైవేట్ పాఠశాల ఫీజు నియంత్రణ కోసం మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబుతో విధి విధానాలను రూపొందిస్తున్నామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉండి ఉన్నత వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వానికి చెల్లించే ఫీజును నేను భరిస్తానని అంబేద్కర్ విగ్రహావిష్కరణ గుర్తుగా ప్రకటిస్తున్న ఉన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కార్యాచరణలో భాగంగా నిరుద్యోగులకు ప్రైవేట్ ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ ఆవిష్కరణ సభలో హాజరైన హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారానే రాజకీయ విద్య భవిష్యత్తు కల్పిస్తుందని, తెలంగాణ రాష్ట్రం రాజ్యాంగం ద్వారా బీసీలకు సీఎం పదవి అవకాశం వస్తే మొదటి వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. ప్రజా గాయకుడు సోమన్న, రేజర్ల రాజేష్ తమ ఆటపాట మాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, వైస్ ఎంపీపీ ఏడ్లా, అంబేద్కర్ సంఘ నాయకులు దేగల సారయ్య, చెప్యాలా ప్రభాకర్, మణిక్యపూర్, గాంధీనగర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, సభ్యులు, మహిళలు, యువతులు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలపై
# ప్రభుత్వం ఫోకస్

- ఆశ్రమ పాఠశాలలను పరిశీలిస్తున్న పీఓ
- స్పెషలాఫీసర్ శ్రీదేవి, ఏటీడబ్ల్యూఓ దేశీరామ్

**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అభ్యున్నతిపై ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు జరిగాక అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి పాఠశాలలకు సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేసి, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూన్ 12 లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. ప్రభుత్వం ఆదేశాను సారం ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. అందులో భాగంగానే ములుగు జిల్లాలో ఉన్న ఎస్టీ బాలుర, బాలికల హాస్టల్ లో సౌకర్యాలపై గత కొద్ది రోజుల క్రితం పరిశీలించారు. ములుగు మండలంలోని ఎస్టీ బాలుర, బాలికల హాస్టల్, జగ్గన్నపేట ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు ను తనిఖీ చేశారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని రామాంజపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలను ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి, ములుగు ప్రత్యేక అధికారి ఏఈ శ్రీదేవి, సహాయ గిరిజనాభివృద్ధి అధికారి దేశీరాం తో కలిసి సందర్శించారు. విద్యా సంస్థల ప్రారంభాన్ని పరిగణలోకి తీసుకొని సౌకర్యాల కల్పనపై నిశితంగా పరిశీలించారు. ప్రధానంగా ఆశ్రమ పాఠశాలలో లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు మరియు ఏదైనా ఎలక్ట్రికల్ పనులు ఉంటే మరమ్మతులు, కిచెన్ షెడ్ల మరమ్మతు, వరండా వెంట ప్యాచ్ వర్క్, ర్యాంపులు మరియు మరుగు దొడ్ల యొక్క ప్లంబింగ్ పనులు, లీకేజీలు ఉంటే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్యం, డీవీడింగ్, ఏదైనా నిర్మాణ సామాగ్రిని తొలగించడం, ఆట స్థలం మరియు పాఠశాల ప్రవేశాన్ని చదును చేయడం వంటి పనులు చేపట్టాలని ఐటిడిఏ పీఓ, స్పెషలాఫీసర్, ఏటీడబ్ల్యూఓ లు ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.





# ప్రజాపాలన దరఖాస్తుల సవరణ ప్రారంభం

**పోచమ్మ మైదాన్, జూన్ 23, ప్రభాతవార్త :** గతంలో నిర్వహించిన ప్రజా పాలన అర్జీల సవరణలు మళ్లీ ప్రారంభం అయ్యాయి. గ్రేటర్ వరంగల్‌కు చెందిన 11 ఈ- సేవా కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న కొంతమందికి గ్యాస్ సిలీండర్ తగ్గింపు, జీరో కరెంట్ బిల్లు లబ్ది కూరని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. అర్జిదారులు తగిన పత్రాలతో వస్తే వెంటనే సవరించేందుకు కంప్యూటర్ ఆపరేటర్లకు లాగిన్లు కేటాయించారు. ఈ సందర్భంగా అర్హత ఉండి జీరో కరెంట్ బిల్లు పొందని వారు ప్రజాపాలన దరఖాస్తుల్లో నమోదు చేసిన సెల్‌ఫోను నెంబర్, పాత కరెంట్ బిల్లుతో రావాలని బల్దియా అధికారులు కోరారు. గ్యాస్ తగ్గింపు అందని లబ్దిదారులు వినియోగదారుని 16, 17 డిజిట్ నబర్ల వివరాలతో రావాలని సూచిస్తున్నారు. నగరంలోని 66 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 1.05 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వివరాలు అంతర్జాలంలో నమోదు చేసేపుడు తప్పులు దొర్లాయి. దీని వలన ల15-20 వేల మంది అర్హులకు జీరో కరెంట్ బిల్లు, గ్యాస్ తగ్గింపు వర్తించడం లేదు. ఈ నేపథ్యంలో సరైన వివరాల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది.

**కేంద్రాల వివరాలు :** వరంగల్ ప్రాంతంలోని బల్దియా ప్రధాన కార్యాలయం, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, ఉర్సు సిఆర్‌సి భవనం, శివనగర్, వరంగల్, ప్రధాన తంతితపాలా కేంద్రం, పోచమ్మ మైదాన్, హన్మకొండ ప్రాంతంలో ఆశోక్ టాకీస్ఎదురుగా, నక్కలగుట్ట, సుబేదారి, కాజీపేట సర్కిల్ కార్యాలయం, నయీం నగర్ వార్డు కార్యాలయం, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయి.

# పథకం ప్రకారమే, దహెగాంలో మానకొండూర్ యువకుడి హత్య

నిందుతులు నలుగురు అరెస్టు

కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ



*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ గ్రామానికి చెందిన అనంతోజు సాయికిరణ్(29)అనే యువకుడిని దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని సంచిలో మూటకట్టి పాడుబడ్డ బావిలో పడేసిన నలుగురు నిందితు లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆదివారం కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ గ్రామానికి చెందిన అనంతోజు సాయి కిరణ్‌కు 2016వ సంవత్సరంలో అనూష తో వివాహం జరగగా, ఆదర్శ్(6), ఆరాధ్య(3) ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. సాయికిరణ్ సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలోని ఒక కోళ్లఫారం నందు కూలీగా పనిచేస్తూ, అక్కడే కుటుంబంతో ఉంటూ జీవనం సాగిస్తుండేవాడు. అదే ఫారంలో పనిచేస్తున్న భార్యభర్తలైన బట్టి శ్రీనివాస్, బట్టి సునీతతో స్నేహం ఏర్పడింది. దానిని ఆసరాగా తీసుకున్న మృతుడు సాయికిరణ్, బట్టి సునీతతో అసభ్యంగా ప్రవర్తించేవాడని దీనికిగాను అక్కడ పని మానేసి మానకొండూర్‌కు వచ్చి ఒక సామిల్ నందు కూలీగా పనిలో చేరాడు. గత ఏప్రిల్ నెల 18న ఇంట్లో నుండి పనికని వెల్లిన భర్త సాయికిరణ్ తిరిగి ఇంటికి రాలేదని మృతుడి భార్య అనంతోజు అనూష 28న మానకొండూర్ పోలీసులకు పనికి వెళ్లొస్తానని ఇంటినుండి వెళ్లిన భర్త సాయికిరణ్ ఇంటికి తిరిగి రాలేదని గతంలో జరిగిన గొడవలు కారణంగా బట్టి సునీత, బట్టి శ్రీనివాస్‌లపై అనుమానం ఉందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మానకొండూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత ఏప్రిల్ 18న ఇంట్లో నుండి పనికని బయటకెళ్లిన మృతుడు సాయికిరణ్ గతంలో పనిచేసిన సిద్ధిపేటలోని పౌల్ట్రీఫారం వెళ్ళాడని, అక్కడున్న బట్టి శ్రీనివాస్, సునీతతో గొడవకు దిగాడని, వారి మధ్య జరిగిన గొడవలో సాయికిరణ్‌కు గాయమై రక్తస్రావమైందని, ఈవిషయం పౌల్ట్రీ యజమాని మృతుడి భార్య అనంతోజు అనూషకు ఫోన్‌లో తెలిపాడు. గొడవ అనంతరం నిందితులు ఇద్దరు అక్కడినుండి తమ స్వగ్రామమైన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం బరెగూడ గ్రామానికి వెళ్లిపోయారని తేలింది. అయినప్పటికీ మృతుడు బట్టి శ్రీనివాష్, బట్టి సునీతలకు ఫోన్ కాల్స్ చేస్తూ వేధించసాగాడని, విసిగిపోయిన దంపతులిద్దరు మృతుడి అడ్డు తొలగించు కోవాలనుకున్నారని, పథకం ప్రకారం సునీతచే మృతుడు సాయికిరణ్‌కు ఫోన్ చేసి దహెగాంకు పిలిపించారని, గత ఏప్రిల్ 19న సాయికిరణ్ రాత్రి సమయంలో అక్కడికి చేరుకోగానే ముందే వేసుకున్న పథకం ప్రకారం ఏ1 బట్టి శ్రీనివాస్(35), ఏ2 బట్టి సునీత(30), ఏ3 తమ్మిడి గంగారాం(55), ఏ4 భీమంకర్ శ్యామ్‌రావు(50)లు కర్రలతో విచక్షణారహితంగా దాడిచేసి అనంతోజు సాయికిరణ్‌ను హత్య చేశారని, మృతదేహాన్ని అక్కడే చుట్టుపక్కల ఉన్న పాడుబడిన వ్యవసాయ బావిలో పడేసి మరుసటిరోజు మహారాష్ట్రకు పారిపోయారని తెలిపారు. దాదాపు రెండు నెలలు శ్రమించి నిందుతులను పట్టుకుని అరెస్టు చేసి వారిపై 302, 201, 120 న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారికి 15రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధించగా నిందితులను జైలుకు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకొనుటకు కృషి చేసిన మానకొండూర్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్, సిబ్బందిని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ అభినందించారు.

# అంతర్జాతీయ అథ్లెటిక్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన వారికి సన్మానం

*చందుర్తి, ప్రభాతవార్త.*



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అయోధ్యలో ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగిన అంతర్జాతీయయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీల్లో చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గంప కైలాసం (85) అనే వృద్ధుడు రెండు గోల్డ్ మెడల్స్ సాధించాడు. 400 మీటర్ల రన్నింగ్ పోటీల్లో, ఐదు కిలోమీటర్ల వాకింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించగా, ఆదివారం ఘనంగా సన్మానించారు. అలాగే శ్రీశైలం మండలానికి చెందిన కమటం రామానుజమ్మ 1500 రన్నింగ్ పోటీల్లో గెలుపొందిన గోల్డ్‌మెడల్ సాధించగా, వీరిని రాజన్న సిరిసిల్ల జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ జనరల్ సెక్రటరీ చింతపల్లి మునీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయిని శంకర్, డాక్టర్ లక్ష్మణ్, అబ్దుల్, గంప ఆంజనేయులు, శ్రీనివాస్, ప్రసాద్, గంప నరేష్, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ అథ్లెటిక్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా చింతపల్లి మునీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శేఖర్, గడ్డం సత్యనారాయణ రెడ్డిలను ఎన్నుకున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ 8వ అధ్యక్షుడిగా భీమిశెట్టి భాస్కర రావు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.** లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ 2024-25 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథిగా ప్రమాణ స్వీకార మహోత్సవ అధికారి లయన్ డాక్టర్ విజయ పాల్గొని నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ స్థాపించిన 74 సంవత్సరాలలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారి యొక్క సేవలు గుర్తింపు పొందడం జరిగిందని, వారు పేదల అభ్యున్నతి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురి ప్రశంసలు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు భీమిశెట్టి భాస్కర రావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి, క్లబ్‌కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తానని, అందరి సభ్యుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఎల్‌సిఐఎఫ్ కో ఆర్డినేటర్, క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ బండా బాబు రావు, డిస్టిక్ట్ క్యాబినేట్ సెక్రటీర వాలెట్ శ్రీనవాస్, క్యాబినేట్ ట్రెజరర్ ఇరుకుల ఆనంద్, డిస్టిక్ట జాయింట్ సెక్రటరీ జయప్రకాష్ చావుడా, జైపాల్ రెడ్డి, డిస్టిక్ట్ గ్లోబ్ సర్వీస్ కో ఆర్డినేటర్ డాక్టర్ అశోక్ కుమార్, డిస్టిక్ట్ జిఈటి సేగంటి నరేష్, రీజన్ చైర్మన్ డెసిగ్నేటెడ్ సంపత్ రావు, జోన్ చైర్ పర్సన్ రేకులపల్లి సుష్మ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అల్లంకి శ్రీనివాస్, బత్తుల రమేష్, గుజ్జుల కుమార్, ఆనంద్, తడుపునూరు శ్రీనివాస్, చంద్రగిరి వంశీరాజ్, ఇతర సభ్యులు లైశెట్టి బిక్షపతి, పిట్ట వెంకటేష్, సయ్యద్ అలీఫ్ తదితరులున్నారు.

# దేశ సమైక్యత, సమగ్రత సాధకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ

*దేవరకొండ, జూన్ 23, ప్రభాతవార్త:*

దేశ సమగ్రత కోసం సమైక్యత సాధనకు బలిదానం చేసిన మహనీయుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి నాయకులు కొనియాడారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య ఆధ్వర్యం లో పట్టణంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ 370 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఉద్యమించి జమ్మూ కాశ్మీర్‌లో అరెస్ట్ చేయబడి, జైల్లోనే బలిదానం కావడం జరిగిందన్నారు ఆయన స్ఫూర్తితో బిజెపి నాయకులు, కార్యకర్తలు దేశం కోసం పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, బిజెపి జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటేష్, గంప పనికుమార్, అర్థం రమేష్, కాసుల శంకరయ్య, గంజి హరి, బెల్దే మాధవి, వలసాని వెంకటేష్, శేఖర్‌రెడ్డి, గడ్డ శివ, పున్న వెంకటేష్, అప్పం అజయ్, గుండాల ఆంజనేయులు, శ్రీను, రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రామకృష్ణను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

*వేములవాడ, ప్రభాతవార్త.*



రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామకృష్ణకు ఇటీవల గుండెకు 3స్టంట్లు పడటంతో ఆయనను ఆదివారం హైదరాబాద్‌లోని నివాసంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కలిసి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి దయ వల్ల అంతా మంచే జరుగుతుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట భాజాపా రాష్ట్ర నాయకులున్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యేను పరామర్శించిన చందుర్తి జడ్పీటిసి

*చందుర్తి, ప్రభాతవార్త.*



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి నాలుగు రోజుల క్రితం మృతి చెందగా, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుటుంబాన్ని చందుర్తి జడ్పీటిసి సభ్యులు నాగం కుమార్ ఆదివారం పరామర్శించారు. నాగం కుమార్ వెంట చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలు ఉన్నారు.

# నేడు ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు

*కట్టంగూర్, జూన్ 23,ప్రభాతవార్త*

10వ తరగతి పరీక్షలలో మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు, ప్రతి పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులకు, మండలంలో 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసిటన్లు టిఎస్ యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు బి.రాంమోహన్, దేశపాక కృష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. అదేవిధంగా వారితోపాటు ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, ఎంఈఓ మేక నాగయ్య, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ.అంజయ్య,కే.బద్రినారాయణ, శ్రీలత, మండ లంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అతిథులుగా హాజరవు తున్నారని,మండల కమిటీ ఆఫీస్ బేరర్స్, మండల కమిటీ సభ్యులు, సీనియర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# నిరుపేద కుటుంబానికి డిండి యువత చేయూత

*డిండి, జూన్ 23,ప్రభాతవార్త*

డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో ఈ 22 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పాటైన విషయం విదితమే. ఇందులో భాగంగా డిండికి చెందిన నార లింగమ్మ మరణించటంతో ఆమె కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేశ్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, మల్లేష్, ఖయ్యూమ్, కొంపెల్లి వేణుగోపాల్, నూకం ఆంజనేయులు, శ్రీను, చింతపల్లి నరేష్, దుబ్బ రవి, గుర్రం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

*కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త*



వర్షపు జల్లులు ప్రారంభం నుండే గ్రామ దేవతలను పూజించడంలో ప్రజలు ముందుంటారని అందులో భాగంగా మారెమ్మ తల్లి చల్లని దీవెనలతో ప్రజలను సుభిక్షంగా ఉంచాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర పేట భాస్కర్ మారెమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. పట్టణంలోని మాదిగ, మాల కుల సంఘాల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు ఊరేగింపుగా బోనాలతో వెళ్లి తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పేట భాస్కర్ పూర్వీకుల నుండి ఆనవాయితీగా కొలుస్తున్న మారెమ్మ దేవత కోరిన కోరికలు తీర్చడంలో ప్రసిద్ధిగాంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు శనిగారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్, చిట్యాల శ్రీనివాస్, చెట్‌పల్లి లక్ష్మణ్, కంబ నంది, పసుల కృష్ణప్రసాద్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలున్ని తల్లిదండ్రులకు అప్పగింత

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని రాంనగర్‌కు చెందిన ఓ బాలుడు తన తల్లిద ండ్రుల పేర్లు, ఇంటి అడ్రస్ తెలియక తప్పి పోయి గంటకు పైగా కాలనీ తిరుగుతున్నాడు. ఇది గమనించిన ఆ వార్డు కౌన్సిలర్ ఆ బాలున్ని చేరదీసి స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించాడు. బాలుడు తప్పిపోయిన విషయాన్ని సోషల్ మీడియాలో వైరల్ చేయగా విషయం తెలిసిన కుటుంబ సభ్యులు పోలీసుస్టేషన్‌కు రావడంతో కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ కుటుంబ సభ్యులకు బాలున్ని అప్పగించారు. బాలున్ని పోలీసు స్టేషన్‌కు తరలించి, తమకు అప్పగించిన కౌన్సిలర్ మాడవేని నరేష్‌ను అభినందించారు.

## శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో నవమ వార్షికోత్సవ వేడుకలు


*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని చింతలవాడలో గల శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో నవమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొనిరెండవ రోజు సామూహిక కుంకుమార్చన పట్టణ పురోహితులు పాలెపు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్థాపిత దేవత పూజ సహస్ర కళాశాలకు అభిషేకం, రుద్ర ఛండీహోమం, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంధం గంగాధర్, నూనె పోశెట్టి, నూనె రాములు, నీరుగొండ మల్లయ్య, నారాయణ, వీర్నాల ఇస్తారి, చిత్తారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసెట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థినీకి సన్మానం

*కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త*

కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన యఖీన్‌పూర్‌కు చెందిన వొల్లెం మాధురి రాష్ట్ర స్థాయిలో ఐసెట్‌లో 740వ ర్యాంక్ సాధించింది. రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంక్ సాధించిన విద్యార్థినీని స్వేచ్ఛ సాహిత సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అభినందిస్తూ, ఘనంగా సన్మానించారు. మాధురి ఉన్నత స్థాయికి ఎదుగాలని పలువురు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాస భూమయ్య, రాస నవీన్, అంబటి కరుణాకర్, చిట్యాల శంకర్, రాస గీతం, మారుతి, రంజిత్, ఫనీంద్ర, శంకర్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## ఒకే రోజు 5గురి సేవాదళ్ సభ్యుల రక్తదానం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని శివసాయి హాస్పిటల్ చికిత్స పొందుతున్న కొమురవ్వ 70 వృద్ధురాలికి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆడెపు మధు 16, గోనె ఆకాశ్ 6వ రక్తదానం చేసి ఆదుకున్నారు. న్యూలైఫ్ ఆస్పత్రిలో చికిత ్స పొందుతున్న మహమ్మద్ ఖాజా 65వ్యక్తికి రక్తం అవసరం కాగా హైమద్ రిపోర్టర్ కుమారుడు సోహెల్ 3వ సారి, పిట్టల నిఖిల్ 3వ సారి రక్తదానం చేశారు. విజయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మునజ తపస్సు అనే గర్భిణీ స్త్రీకి రక్తం అవసరం కాగా మోహన్ 3వ సారి రక్తదానం చేశారు. వేర్వేరు వ్యక్తులకు రక్తదానం చేసిన 5గురు యువకులను ఆస్పత్రి వైద్యులు, రోగి బంధువులు అభినందించారు.

## డీసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన బంజారా ఐక్యవేదిక నాయకులు

*జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :*

జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను జనగామ జిల్లా బంజార ఐక్యవేదిక నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు స్వాగత సుమాంజలులు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక బంజార ప్రజల ఇబ్బందుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అమాయక గిరిజనులపట్ల సూచనలు, సలహాలు అందించాలని, జాతి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ వాంకుడోతు అనిత, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు అజ్మీరా స్వామినాయక్, భిక్షపతి నాయక్, మిట్యానాయక్, కాలురాం నాయక్, రవినాయక్, శంకర్‌నాయక్, మూర్తి, జితేందర్, కీమ్లా నాయక్, లక్ష్మణ్‌నాయక్, ఉద్యోగ నాయకులు కిషన్, హరిలాల్,వీర్యానాయక్, బిక్కునాయక్,లాల్మ నాయక్, రవి, భికోజి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

*తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :*

బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ 71ఏళ్ల క్రితం ఈరోజు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ నిర్భంధంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్నుమూశారని, ప్రతిపక్ష నాయకుడిగా జమ్మూకాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్‌చేస్తూ 1950లో ఆయన ఇచ్చిన ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నినాదం దేశాన్ని తట్టిలేపిందని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, కొన్నె రాజు, బీజేవైఎం నాయకుడు పెద్దబోయిన రాజు, బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలక వర్గానికి ఘన సన్మానం

*తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని మరియపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామానికి చేసిన సేవలను గుర్తించి ఆగపే బాప్టిస్ట్ చర్చి ఫాస్టరన ఏనుగుల చిరంజీవి, సంఘం కార్య శోధకుల ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ బీరెడ్డి జార్జిరెడ్డిని ఉపసర్పంచ్ చాట్ల జోసెఫ్, పాలక వర్గ సభ్యులను, గ్రామకార్యదర్శి ఆమనగంటి మహేందర్‌ను ఆదివారం శాలువా లతో సన్మానించారు. కార్యక్రమంలో ఆగపే ఇంటర్ ఫేత్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె.ఎం.జాన్, సభయలు పాల్గొన్నారు. ఈసందర్భంగా సామాజిక సేవలో నిత్య కృషివలుడైన కెఎం.జాన్ చేసిన సేవలకు గుర్తుగా మరియ పురం గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామ పాలక వర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది అందరు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కోరుట్ల వార్త



## ప్రమాణ స్వీకారోత్సవ అభినందనలు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో బిజెపి కార్యవర్గం ఎంపిగా అరవింద్ గెలిచిన ఆనంద సందర్భంలో ఆనందంగా ప్రమాణ స్వీకారోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి బీర్‌పూర్ మండల నాయకులు మాట్లాడుతూ ఎంపిగా అరవింద్ నిజాంబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో విజయంలో బీర్‌పూర్ మండలంలో కార్యకర్తలకు చాలా ఆనందం ఇచ్చిందని భవిష్యత్తులో బీర్‌పూర్ మండలంలో భోగ శ్రావణి నాయకత్వంలో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ఎంపి అరవింద్‌కు బహుమతిగా అందజేస్తామని బిజెపి బీర్‌పూర్ మండల శాఖ నాయకులు తెలిపారు.

## శ్యామ్‌రాజ్ ముఖర్జీ బలిదాన్ దివాస్

*కోరుట్ల, ప్రభాతవార్త*



"ఏక్ దేశ్ దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే" అని కాశ్మీర్‌లో 370ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌రాజ్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా స్థానిక బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద ఘనంగా నివాళులర్పించచారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్ మాట్లాడుతూ దేశం కోసం భారతీయ జనతా పార్టీ కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులంతా ఆయన చూపిన మార్గంలో నడువాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్, నాయకులు సుదవేని మహేష్, ఇట్యాల నవీన్, జక్కుల జగదీశ్వర్, ధనుంజయ్, లక్ష్మీనారాయణ, సత్యం, శ్రీనివాస్, రాజేందర్, ఉదయ్, ఆంజనేయులు, గోపాల్, గణేష్, రమేష్, అజయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల మధ్య దాడి

### పలువురికి గాయాలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*

మ ండలంలోని జోగిన్‌పల్లి గ్రామానికి చెందిన రెండు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన దాడిలో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం ముస్కు శంకర్, పద్మ, మల్లేష్, అమృత, సుమలత కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన ముస్కు నరేష్, రాములు, చిన్నగంగారాం, సుమలత, సాయమ్మల మధ్య గల భార్యభర్తల మధ్య కొంత కాలంగా గొడవ జరుగుతుంది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఇరు కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకోగా పలువురికి గాయాలయ్యాయి. ఇరువర్గాల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## 2 లక్షల రుణమాఫీ ప్రకటనతో బీర్‌పూర్ మండల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

## మండల పరిషత్ అధ్యక్షులు మాసర్తి రమేష్

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ప్రకటనతో హర్షం వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో ఎంపిపి మాసర్తి రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇతర మంత్రుల సూచన మేరకు మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి తీసుకున్నటువంటి నిర్ణయాన్ని అనుగుణంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని నెరవేరుస్తున్నందుకు బీర్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు హర్షాతిరేకాలుగా ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత 10 సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి ఉండి కూడా కనీసం 1 లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేదని అన్నారు.రైతు రుణమాఫీ ప్రకటనలో తన వంతుగా భాగస్వామ్యమైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీర్‌పూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు,రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# పోలీస్ పథకాలకు ఎంపికైన జిల్లా పోలీసులు

## అభినందించిన ఎస్పీ అశోక్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*









పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలను జిల్లా పోలీసులు అందుకొనున్నారు.పోలీస్ పతకాలను ఎంపిక అయినవారిని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలకు అందుకోనున్న పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.కోరుట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై అలీమొద్దిన్ (ఉత్తమ సేవ పథకం) జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెచ్‌సి నసీర్ ఖాన్ (ఉత్తమ సేవా పథకం),కథలాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న డబ్ల్యూహెచ్‌సి రాజశ్రీ (సేవా పథకం),డిసిఆర్‌బి జగిత్యాల విధులు నిర్వహిస్తున్న హెచ్‌సి రాజేంద్రప్రకాష్ (సేవా పథకం), రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెచ్‌సి గంగారాం (సవా పథకం) రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెచ్‌సి సత్తయ్య (సేవా పథకం) ఎంపికైనారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మనకెంత మంది మిత్రులున్న చిన్ననాటి మిత్రుల స్నేహమే గొప్పదని నిరూపిస్తున్న పొలాస హైస్కూల్ విద్యార్థులు.1997-98 సంవత్సరంలో జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస హై స్కూల్‌లో అప్పటి పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌కె బంకెట్ హాల్‌లో వారికి విద్యాబుద్దులు నేర్పిన గురువులు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా గురువులను సన్మానించడం వారి దీవెనలు తీసుకుంటూ ఆడ,మగ తేడా లేకుండా చిన్న పిల్లలలాగా ఆటపాటలతో ఆహ్లాదకరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు,వారికి చదువు నేర్పిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 25న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*ధర్మపురి,ప్రభాతవార్త :*

ధర్మపురి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25న నిర్వహిం చడం జరుగుతుందని ఎంపిడివో రవీంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఎంపిపి చిట్టిబాబు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ప్రకటనలో ఆయన తెలిపారు.ఈ సమావేశానికి సభ్యులు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



వారంతా చిన్ననాటి స్నేహితులు.ఒకేచోట చదువుకున్నారు.పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగులు స్థిరపడగా,మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర ఉన్నత పాఠశాల 1990-91 లోని పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కరీంనగర్‌లోని ఆహా రెస్టారెంట్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి,ఆత్మీయ పలకరింపు ఆ లింగన నడమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.ఇతర కారణాలతో మృతి చెందిన తోటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆజీద్ రషీద్,సాన వినోద్, నరేష్, శరత్, రాజశేఖర్, రామ్మోహన్, మల్లేశం, హరీష్, వసీ,కాశీనాథం,నాదీమ్,గాజుల మహేష్, వేణుగోపాల్, సత్యం, సాజీద్,గంప శ్రీనివాస్, గంగాధర్,గోపాల్ వెంకన్న, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనాథ్, సంతోష్,కళాధర్, సట్ల శ్రీనివాస్,గోలి శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీధర్, నరహరి, మోసిన్,రాజ రఘునందన చారి, సతీష్, కళాధర్, బద్రి నరేష్,ఎ హరీష్,సతీష్, రంగారావు ,మల్లేశం, కాశీనాథ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో క్రీడ పోటీలు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల స్థాయి క్రీడల పోటీలు పాఠశాల ఎంపిక పోటీలు జెడ్పిహెచ్ఎస్ బీర్‌పూర్ పాఠశాలలో తేది 25.06.2024 మంగళవారం రోజున జరుగుతాయని మండల విద్యాధికారి వాసం భీమయ్య తెలిపారు.ఇందలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు 4వ తరగతి చదువుతూ ఉండాలి.వయస్సు 8 సంవత్సరాలు తేది 1.09.2015 నుండి 31.08.2016 మధ్య జన్మించిఉండాలి.30 మీటర్స్ ఫ్లేయింగ్ స్టార్ట్,స్టాండింగ్ బ్రాడ్ జంప్,6న10 షటిల్ రన్,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్,కెజి మెడిసిన్ బాల్పుట్,800 మీటర్స్ రన్ విద్యార్థులు తీసుకురావాల్సినవి.ఆధార్‌కార్డు ఒరిజినల్,బోనాఫైడ్,స్టడీ సర్టిపికేట్ చదువుతున్న పాఠశాల నుండి విద్యార్థి పుట్టిన తేది సర్టిపికేట్ 1.9.2015 నుండి 31.08.2016 మధ్య ఉండాలి,ప్రొగ్రెస్ రిపోర్ట్స్ ఆఫ్ థర్డ్ క్లాస్,10 పాస్పోర్ట్స్ సైజ్ ఫోటోస్ కలర్ ,క్యాస్ట్ లేదా కమ్యూనిటీ సర్టిఫికేట్ ఆటలలో పాల్గొనే విద్యార్థులు సంప్రదించాల్సిన ఫోన్‌నెంబర్లు కన్వీనర్ సిహెచ్ లక్ష్మణ్ పిడి సెల్ నెంబర్9866991606 ,పిజి మంజుల ధరణి సెల్ నెంబర్ 9573385169 బేర రవి సెల్ నెంబర్ 9912291927.




# జగిత్యాల వార్త

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



పాత్రికేయ వృత్తిలో ప్రజలకు సేవలందిస్తూ ఎల్‌బి పూర్తిచేసి లాయర్ వృత్తిలో నూతనంగా అడుగిడిన గొల్లపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం చేసిన పాత్రికేయులు.గొల్లపల్లి మండల శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బొల్లె రాజన్న పాత్రికేయ వృత్తిలో ఉంటూ లా కంప్లీట్ చేసి న్యాయవాద వృత్తిలో అడుగిడుతున్న సందర్భంగా వారికి గొల్లపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రాజన్న న్యాయవాద వృత్తిలో అడిగిడటం సంతోషకరమైన విషయం అని న్యాయవాద వృత్తిలో కూడా ప్రజలకు సేవలందిస్తూ అందరి మన్ననలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌటపెల్లి తిరుపతి,అంకం భూమయ్య,జంగిలి సత్యం,సజ్జనపు జనార్థన్,మద్దెల గోవర్థన్,జెల్ల అనిల్‌యాదవ్,కాల్వ శ్రీనివాస్,మద్దూరి నవీన్,జేరిపోతుల అనిల్,మహేంధర్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘ అభివృద్ధి పనులకు భూమిపూజ

## మున్నూరుకాపుల అభివృద్ధికి కృషి

## జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మున్నూరుకాపుల అభివృద్ధి కృషి చేస్తానని జెడ్పి చైర్మన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు సంఘం పట్టణ మండపానికి అభివృద్ధి పనుల నిర్మాణం కోసం రూ.50 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆదివారం రోజున భూమిపూజ చేసిన జిల్లా జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్.మున్నూరుకాపు కళ్యాణ మండపానికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసిన జిల్లా జెడ్పి చైర్మన్ దావ వసంత కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించిన మున్నూరుకాపు కుల సంఘ సభ్యులు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు,వొడ్నాల రాజశేఖర్‌రావు,ప్రదాన కార్యదర్శి చిట్ల రమణ,లైశెట్టి వెంకన్న, న్యాయవాది శ్రీరాములు,హరి అశోక్‌కుమార్,గోపు రాజారెడ్డి, పడాల తిరుపతి,బండారి విజయ్,కొలగాని మధుసూదన్, పుప్పాల అశోక్,చీటి లక్ష్మి నారాయణ,లైశెట్టి నారాయణ,లైశెట్టి శేఖర్,చిట్ల అంజన్న, అయ్యోరి సుధాకర్,కూతురు శేఖర్,తీగెల అశోక్,తీగెల వెంకన్న,సంగి శేఖర్, సొల్ల భీమన్న,భూపతిపూర్ లక్ష్మినారాయణ,మార్గం నరేష్, మల్లాపూర్ మండల అధ్యక్షుడు ముత్యాల శంకర్,గజ్జి శ్రీనివాస్,కోరుట్ల మండలం అధ్యక్షుడు నత్తిరాజ్‌కుమార్,వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అధ్యక్ష,కార్యవర్గం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# తాను మరణించినఇద్దరు అంధులకు వెలుగులు

ఓదెల, ప్రభాత వార్త:



ఆ తండ్రి మరణించినా... ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు. తండ్రిని కోల్పోయిన దు:ఖంలో కూడా సామాజిక స్ఫూర్తిని చాటుకున్నారు కొడుకు, కూతుళ్ళు. నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ఓదెలకు చెందిన బండి రామస్వామి (75) అనే వృద్ధురాలు శనివారం మృతి చెందాడు. అతని నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఎం. భీష్మాచారి అవగాహన కల్పించారు. దీంతో మృతుడి భార్య లక్ష్మి, కుమారుడు ఆదినారాయణ, కోడలు మానస, కూతుళ్ళు, అల్లుళ్ళు శోభారాణి, భూమయ్య, సరోజన, నర్సయ్య, మనమళ్ళు, మనుమరాలు స్పందించారు. విషాదంలో కూడా సమాజ హితం కోసం తండ్రి నేత్రాలను దానం చేయడానికి అంగీకారాన్ని తెలిపారు. టెక్నిషియన్ లక్ష్మణ్ కుమార్ సహకారంతో మృతుడి నేత్రాలను సేకరించి హైదరాబాద్ లోని ఎల్‌విపి ఐ బ్యాంక్ కు తరలించారు. నేత్రదాతకు నివాళులు అర్పించారు. పాల్గొన్న వారు కె. వెంకటేశ్వర్లు, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం మల్లేశం, మధుకర్, మండల అధ్యక్షుడు కొండ్ర వేణు, మెరుగు సారంగం, నేత్రదానానికి అంగీకారాన్ని తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణ రెడ్డి, సలహదారులు నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, సలహదారుడు కేసు వాసు, భీమనపల్లి పృథ్వీరాజ్ అభినందించారు.

## " ఆనంద " ఆత్మీయ సమ్మేళనం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రం అభ్యుదయ (వివేకవర్ధని) పాఠశాలలో చదువుకున్న 2008 - 09 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత గూడూరు గ్రామం శివారులో గల రిసార్ట్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చిన్నపాటి జ్ఞాపకాలను, మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకోని రోజంతా ఆనందంగా గడిపారు. స్నేహితుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. కలిసి భోజనం చేసి ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివేకవర్ధని పాఠశాల కరస్పాండెంట్ పబ్బు సతీష్, ప్రధానోపాధ్యాయులు పిల్లల రాజు, ఉపాధ్యాయులు మొగిలిచర్ల ప్రశాంత్, మౌటం శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శృంగేరి వేద పండితులచే శత రుద్రాభిషేకం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామంలో ఈనెల 24 సోమవారం రోజున శృంగేరి వేద పండితుల చేత శత రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8 గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమాలు, 12.30 లకు దత్తాత్రేయ స్వామికి హారతి కార్యక్రమం తర్వాత నీలకంఠ భజన మండలి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమం కి భక్తులు హాజరుకావాలని ఈ సందర్భంగా కోరారు. దత్తాత్రేయ స్వామి వారి దేవాలయం వర్ధవెల్లిలో నిర్వహించడం జరుగుతుంది.

## రెండు లక్షల రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసేటట్టు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది గత ప్రభుత్వం రైతులను మోసం చేసి రుణమాఫీ చేయనందున కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రెండు లక్షల రుణమాఫీని ఏకకాలం చేస్తామని ఎలక్షన్ ప్రచారంలో హామీ ఇచ్చారు. అదే విధంగా రైతులు రుణమాఫీ సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినేట్ సమావేశంలో ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని తెలిపారు. రుణమాఫీ వచ్చే నెల నుంచి ప్రారంభించనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి సూచనప్రాయంగా వివరించారు. నేడు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి జువ్వాడి నర్సింగరావుకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసి రుణమాఫీ వదిలేసిన ప్రభుత్వం నేడు ఏకకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ 31 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఆకుల లింగారెడ్డి, జెట్టి లక్ష్మణ్, బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హాఫీజ్, పూదరి నర్సాగౌడ్, ఎలాల జలపతిరెడ్డి, గుండంపెల్లి మాజీ సర్పంచ్ భూపెల్లి దేవయ్య, అనతడుపుల నర్సయ్య, గంగాధర్, తిరుపతిరెడ్డి మహేందర్‌లు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నిర్వహించిన బీజేపీ నేతలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల హక్కులకై గొంతు ఎత్తి నినాదించిన చైతన్య దీప్తి భారతీయ జన సంఘ్‌ను స్థాపించి హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ స్ఫూర్తి ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన దో నిషానై చలేగా అంటూ జాతీ జాగృతి కోసం గల మెత్తిని వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేట విజయ్, నాయకులు కలాలి రాజిరెడ్డి, సుంకె అశోక్, సుత్తారి భూమారెడ్డి, సాయి ప్రసాద్, అరికెల రాకేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఘనంగా డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు


బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పరశురామ్ ఎడపల్లి ఆధ్వర్యంలో ఆదివారం బోయినిపల్లి మండల కేంద్రంలో డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి బలిదాన్ దివాస్ సందర్భంగా ఆ మహనీయుడికి ప్రగాఢ నివాళులు అర్పించారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్, నహి చలేగా అంటూ కాశ్మీర్ కోసం నినాదించడమే కాక భారత అఖండతత్వం కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన దేశ భక్తుడికి నివాళులు అర్పించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ ఉదారి నర్సింహా చారి, మండల ఉపాధ్యక్షులు భోగోజి గంగాధర్ చారి, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజూరి కిరణ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి అనిల్, బూత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్, మహేష్, రజనీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్యాల లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త:



జాతీయ ఐక్యత, సమగ్రత కోసం ఎనలేని కృషి చేసిన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం బిజెపి శ్రేణులు మల్యాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బింగి వేణు, మల్యాల కార్యదర్శి గాజుల మల్లేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు కటకం లత, కంచర నర్సయ్య, నక్క ఆనందం, మధు, మహేష్, రాజ్ కుమార్, నీలం రవి, రాకేష్, సంకీర్తన, శ్రీకాంత్, శ్యామల, గంగవ్వ, సునీత, సుజాత, లావణ్యలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సీఐగా నీరంజన్ రెడ్డి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఏ. నీరంజన్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మెట్‌పల్లి సీఐ పి. నవీన్‌ను బదిలీ చేస్తూ మల్టీ జోన్ వన్ ఐజీ రంగనాథ్ శనివారం ఉత్తర్వులు జారీ చేయగా అతనిని ఐజీపీ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. నవీన్ స్థానంలో మెట్‌పల్లి సీఐగా ఐజీపీ ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న ఏ. నీరంజన్‌రెడ్డిని సీఐగా నియమించారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రాజా ప్రపుల్లారెడ్డి పంక్షన్ హాల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983-84 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు పూల మాలలు వేసి, మెమోంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి తమ గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం తపించిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో హిందువుల హక్కులకై గొంతెత్తి నినదించిన చైతన్య దీప్తి భారతీయ జన సంఘ్‌ను స్థాపించి, హైందవ ఏకీకరణకు తోడ్పడి ఉద్యమ స్ఫూర్తిని చాటి, ఏక్ దేశ్‌మే దో విధాన్, ధో ప్రధాన్, దో నిషాన్ నహి చలేగా అంటూ జాతి జాగృతికై గళమెత్తిన మార్గదర్శి భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా మండల బిజెపి నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం నిరంతరం తపించిన గొప్ప వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి కాళి చరణ్, మండల ఉపాధ్యక్షులు ఇటికల రాజు, బిజెవైఎం మండల అధ్యక్షులు కోశ్ని వినయ్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ కన్నె అరుణ్ కుమార్, ఎర్రోళ్ల బాలయ్య, కుక్కల బాలయ్య తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95వ బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, తమకు పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానం చేసి, మెమోంటోలను అందజేశారు. అనంతరం మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తంగళ్ళపల్లి గ్రామ వాస్తవ్యులైన ఆర్మీ జవాన్లకు, వివిధ డిపార్ట్‌మెంట్లలో పని చేస్తున్న దేశ సైనికులకు సైతం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా 1994-95 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల తరుపున తంగళ్ళపల్లి గ్రామంలో గుర్తుండి పోయే విధంగా తాము చదువుకున్న పాఠశాలలో మంచినీటి వసతికి మినరల్ ప్లాంట్ ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ, భవిష్యత్ లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లుగా బండి లక్ష్మణ్ గౌడ్, టోనీ, ఇటుకల అశోక్, ముక్క వాసు, రజిత, శారద, నాగరాణి, విష్ణు, పెద్దూరు తిరుపతి, పాల్గొన్నారు.

### జిల్లెల్లలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జిల్లెల్ల గ్రామంలోని 2004-05 సంవత్సరపు పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం తాము చదువుకున్నప్పటి జ్ఞాపకాలను ఒకరికొకరు గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సంతోషంగా సంబురాలు జరుపుకున్నారు.

## ఆర్థిక సహాయం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపురం గ్రామానికి చెంది శనిగరం చంద్రయ్య మరణించగా, అతని కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయం చేశారు. వచ్చిన విరాళాలను దహన ఖర్చులకు పోను మిగిలిన నలభై వేల రూపాయలను మృతుని కూతురు పేరుపైన ఫిక్స్ డిపాజిట్‌చేశారు. విరాళాలు సేకరించిన దాతల పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ



ముస్తాబాద్, ప్రభాతవార్త.

దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బిజెపి మండల అధ్యక్షుడు మేరుగు అంజా గౌడ్ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ముస్తాబాద్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మేరుగు అంజా గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్వతంత్ర భారత రాజ నీతిజ్ఞులలో అగ్రగణ్యుడు, గొప్ప విద్యావేత్త, మహోన్నత దేశ భక్తుడు, జాతీయ వాదానికి, జాతీయ వాదానికి, జాతీయ సమైక్యతకు మారుపేరు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భారత మాత ముద్దు బిడ్డ అని కొనియాడారు. ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చెలేగా, నహీ చెలేగా అని వారు ఇచ్చిన నినాదం వినగానే మన కళ్ల ముందు కదులుతారని, దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహనేతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, గూడెం సర్పంచ్ శ్రీనివాస రావు, ఫ్యాక్స్ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, కోల కృష్ణ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎదునూరి గోపికృష్ణ, గూడ బాల్ రెడ్డి, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు చిగురు వెంకన్న, బిజెవైఎం నాయకులు మద్దికుంట రమేష్, పొన్నం అనిల్, చీకోటి మహేష్ పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మారుపాక అనిల్ కుమార్‌జన్మదిన వేడుకలు ఆదివారంఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట మండల పరిషత్ అధ్యక్షుడు వి.వెంకట రమణా రెడ్డి అనిల్ కుమార్‌కు శాలువా కప్పి కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇల్లంతకుంట ఎంపిటిసి ఒగ్గు నరసయ్య యాదవ్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అనిల్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. ఆయా కార్యక్రమాలలో వల్లంపట్ల ఎంపిటిసి రమేష్ కిషోర్ వివిధ కుల సంఘాల అధ్యక్షులు ప్రెస్‌క్లబ్ సభ్యులు యువజన సంఘం సభ్యులుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంతటి శ్రీనివాస్, ఎ ర్రోజు సత్యం, బండారి రాజు, ముంజ భాస్కర్, ఆంజనేయులు, కొయ్యడ చందు, ముంజ భూపతి, దేవయ్య, తిరుపతి పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్థానికులు పోచమ్మ బోనాలు ఘనంగా ఆదివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు బోనాలను పోచమ్మ తల్లికి తీసుకెళ్తూ ఆనందోత్సాహాల మధ్య వెళ్ళారు. శివసత్తుల ఆడుతూ పాడుతూ పోచమ్మ దేవాలయం వద్దకు వెళ్లారు. పిల్లలు, పెద్దలు ఆనందంగా పోచమ్మ దేవాలయం వరకు జరిగిన బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు.




**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట**

## మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగేపల్లి లో ఈనెల 25న మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ టి సురేందర్ కుమార్ తెలిపారు.మండల స్థాయిలో ప్రభుత్వ మోదిత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ నిర్వహించబడును.క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులు మూడవ తరగతి పూర్తి చేసి ఉండాలని తెలిపారు.డేట్ ఆఫ్ బర్త్ 01 19 2005 నుండి 31 08 2016 వరకు ఈ సంవత్సరంలో పుట్టిన వాళ్ళు అర్హులు అని తెలియజేశారు.సెలక్షన్ కు హాజరయ్యే విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి స్టడీ మరియు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్,తహసీల్దార్ లేదా పంచాయతీ కార్యదర్శి చే జారీ చేయబడిన పుట్టిన తేది ధ్రువపత్రం,ఆధార్‌కార్డు,పది పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,కుల ధ్రువీకరణ పత్రం వెంటతీసుకోని లంచ్ బాక్స్ తో ఉదయం 8 గంటలకు హాజరు కావలిసిందిగా ఎంఈఓ తెలిపారు.ఇతర సందేహాలకు సతీష్ ను 9494729515 సంప్రదించగలరు.

## ఘనంగా శ్యామ్‌ప్రసాద్ బలిదాన్ దివాస్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలో 133వ బూత్‌లో ఓబిసి అధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ బలిదాన్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు.ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెల్లి వేణు శ్యామ్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ఒక దేశం ఒకే జేండా ,ఒక దేశం ఒకే ప్రధాని ఒకే రాజ్యగం ఉండాలని భారతీయ జన సంఘ్‌ని స్థాపించి వాటిని సాధించే క్రమంలో అఖండ భారతవని కొసం 1953 జూన్ 23 కాశ్మీర్ లో అసువులు బాసిన భారత మాత ముద్దు బిడ్డ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ అదర్శ ప్రాయనిగా మహనీయిడు అని కొనియాడారు. మెక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు శ్రీనివాస్, వెంగళ శ్రీనివాస్, తడుక కమల, అంకారుపు రాజు, పోతు శ్రీనివాస్ ,వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ కార్మికునికి నాయకుల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిలో ఉదయం షిఫ్ట్‌లో ఆదివారం ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అక 2డ విధులు నిర్వహిస్తున్న కోల్ కట్టర్ ఆరెల్లి మల్లయ్య అనే కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఐఎన్‌టియుసి నాయకులు కె.సదానందం, పి.ధర్మపురి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరెల్లి కొమురయ్యను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా గాయపడ్డ కార్మికుడు ఆరెల్లి మల్లయ్యను బిఎంఎస్ అనుబంధ సింగరేని కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు జరిగి గని కార్మికులు గాయాల పాలవ్వడం, మృత్యువాత పడటం జరుగుతుందని అన్నారు. అయితే 11వ గనిలో నిత్యం ప్రమాదాలు జరుగుతూ కార్మికులు గాయపడటంతో కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతుందని, గని ప్రమాదాలపై సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని అన్నారు.

# కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు సీనియర్ సిటిజెన్ల బదిలీ వీడ్కోలు సన్మానం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బదిలీపై వెళ్తున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషకు,ములుగు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి బదిలీపై వెళ్లిన జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బి) టిఎస్ దివాకర్‌లకు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరిచిన కలెక్టర్ బి.సత్యప్రసాద్‌లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ల,పెన్షనర్స్ అసోసియేషన్ల జిల్లా శాఖల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.శనివారం రాత్రి సుమంగళి గార్డెన్స్‌లో జరిగిన ఆత్మీయ సన్మాన మహోత్సవంలో ఆయా అసోసియేషన్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఒక సంవత్సరం 4 మాసాలు మాత్రమే జిల్లా కలెక్టర్ పనిచేసిన షేక్ యాస్మిన్ భాష ఆదర్శ ప్రజా కలెక్టర్‌గా ప్రజలు మన్ననలు పొందారన్నారు.అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక ఓటింగ్ శాతం పెంచారని,వయోవృద్ధుల చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసి కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిపారని కొనియాడారు.బవిష్యత్తులో షేక్ యాస్మిన్‌భాష రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించబడాలని దేవుణ్ణి కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ఉపాధ్యాక్షుడు పిసి హన్మంతరెడ్డి,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్,మహిళా కార్యదర్శి కరుణ,సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్ల జిల్లా ప్రతినిదులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను సన్మానించిన జగిత్యాల టిఎన్జీవోలు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన షేక్ యాస్మిన్ భాషను,అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్‌ను జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవో ఉద్యోగులు వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.స్థానిక సుమంగళి గార్డెన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ మాట్లాడుతూ ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా మెదలుతూ వారికి ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేవారని తెలుపుతూ వారికి టిఎన్జీవోల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బుడుమజ్జి సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్ మాట్లాడుతూ జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచడంలో టిఎన్జీవోల సేవలు మరువలేనివని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవీంధర్, రాజేంధర్, సుగుణాకర్, మధుకర్, మహమూద్, సురేంధర్‌నాయక్, మమత, పవిత్ర, ఖాజీం, మురళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామిని నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రూ.2లక్షల రుణమాఫీతో రైతుల్లో సంతోషం - కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామి రూ. 2లక్షల రుణమాఫీని అధికారంలోకి వచ్చిన 6నెలల్లో నేరవేర్చిందని మేనిఫెస్ట్ట కమిటి చైర్మన్ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు చొరవతో రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత వ్ం రూ. 2లక్షల రుణమాఫీ చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం పట్ల రాష్ట్రంలోని రైతు కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో ఆయన పాల్గొని పటాకలుపేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందలతో బాధపడుతున్న రైతులకు రూ2లక్షల రుణమాఫీ వారికుంటుంబాల్లో ఎంతో సంతోషం నింపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత వ్ం రైతు పక్షపాత ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా రైతులను కాపాడుకుంటుందన్నారు. ఆగస్టు 15లోపు రైతుల రుణమాఫీ చేసిన వెంటనే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సదానందం, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లో కార్యదర్శులు జనగామ నర్స్ంగరావు, నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, ఎస్సీసెల్ డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, బిసిసెల్ అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఒలింఫిక్స్ దినోత్సవం

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ఒలింఫిక్స్ డే సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో ఒలింఫిక్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆదివారం వివేకానంద విగ్రహం నుండి ప్రారంభమైన ర్యాలీని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా శాస్త్రీ విగ్రహం వరకు ప్రధాన రహదారుల మీదుగా టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి సుంచు అశోక్ మాట్లాడుతూ ఒలింఫిక్స్ డే సందర్భంగా ప్రపంచ దేశాలు కూడా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని, మన భారత దేశంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఎంతైనా అవసరం అని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల విద్యార్థులను క్రీడలపై దృష్టి సారించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల తల్లిదండ్రులు అందరూ కూడా ఆలోచించి క్రీడారంగం పట్ల దృష్టి సారిస్తే విద్యార్థులు చిన్నతనము నుండి క్రీడలలో శారీరక దృఢత్వం పెరుగుతుందని, మానసిక ఉల్లాసంగా విద్యార్థులు చక్కటి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ ఉపాధ్యక్షులు రాందాస్, కార్తీక్, ఫిజికల్ డైరెక్టర్ రవీందర్, మాజీ ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి సత్యంను పరామర్శించిన బండి సంజయ్



**చొప్పదండి ప్రభాతవార్త** కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంను ఆదివారం హైద్రాబాద్‌లోని అల్వాల్‌లో ఆయన నివాసంలో పరామర్శించారు. మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి ఆత్మహత్యకు పాల్పడగా ఆయన మేడిపల్లి సత్యంను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. మనోధైర్యంతో ఉండాలని సూచించారు. రూపాదేవి మృతి మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు ప్రభుత్వాల కుట్ర



- పార్టీలకు అతీతంగా సింగరేణిని కాపాడుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణకు కొంగు బంగారమైన సింగరేణిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర ఆరోపించారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విషయంలో రెండు ప్రభుత్వాల వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ టెండర్లకు మద్ధతు ఇవ్వడానికి ఢిల్లీకి వెళ్లడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. బొగ్గు బ్లాక్‌లకు వ్యతిరేకమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారం రాక ముందు ఒకలా అధికారం వచ్చిన తరువాత మరోలా మాట్లాడుతూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు. సింగరేణి బ్లాకులు ప్రైవేట్ పరం కాకుండా సింగరేణి కార్మికులు ఏకమై ఒక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. రామగుండం పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ పరం చేయమని మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవ చేశారు. ఇప్పుడు బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించడంలో ఆంతర్యం ఏమిటనీ చందర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బొగ్గు బ్లాక్‌లు వేలం కాకుండా పోరాడాలని సూచించారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ఈ ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా సింగరేణి ప్రైవేట్‌పరం కాకుండా పోరాటం చేయాలని చందర్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, కుమ్మరి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, జావెద్ పాషా పాల్గొన్నారు.

# బురదమయమైన రోడ్డుతో ఇబ్బందులు

- పట్టించుకోని ఆసుపత్రి అధికారులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలో వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆసుపత్రికి రోడ్డు కరువైంది. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆసుపత్రికి వెళ్లే మార్గం పూర్తిగా బురదమయంగా మారడంతో... నడవటానికి కూడా వీలు లేకుండా తయారైంది. డయాలసిస్ పేషంట్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. అసలే నడవలేని వారికి... లోపలికి ఆటోలు రావాలంటే ఆ బురద రోడ్డులో రాలేమంటున్నారు. నడుస్తూ వెళ్లినా వారు బురదలో జారిపడి గాయాలు అయిన సంఘటనలు ఉన్నాయి. అసలే డయాలసిస్ చేయించుకునే పేషంట్లు, బురద రోడ్డుతో రాలేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



# కరీంనగర్ మున్సిపాల్ కార్పొరేషన్ సమస్యలు పరిష్కరిస్తా

- మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు సమస్యలను మంత్రి దృష్టికి పలువురు కార్పొరేటర్లు తీసుకువచ్చారు.. కార్పొరేటర్లు చెప్పిన పలు సమస్యలపై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.. నగర మేయర్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని పొన్నం ఆరోపించారు. ప్రజల పక్షాన కార్పొరేటర్లు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్లకు పొన్నం హామీ ఇచ్చారు.







## ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణం విద్యానగర్(వినాయక నగర్ చౌక్)లో బీజేపీ నగర పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ(బలిదాన్ దివాస్) వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన ధీరుడు, దేశభక్తుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట రెడ్డి, వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, పల్లెపాటి సంపత్ రావు, పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, గుంటేటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ అసలు సిసలైన హీరో శ్యామా ప్రసాద్

- శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి అర్పించిన బండి సంజయ్






**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం బీజేపీ కరీంనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అంతకుముందు మహాశక్తి అమ్మవారి ఆలయంలో సంజయ్ తన మాతృమూర్తి శకుంతల సమక్షంలో మొక్క నాటించారు. అనంతరం శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను, త్యాగాన్ని స్మరిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ యుద్ధాల సమయంలో జన సంఘ్ కార్యకర్తలకు తుపాకీ లిచ్చి సైనికులతోపాటు భారతదేశం పక్షాన యుద్ధానికి పంపి పార్టీ కంటే దేశం ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్‌లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనేనని తెలిపారు.



## ముదిమాణిక్యం ప్రజాపాలన 100 దరఖాస్తులు ఏమైనట్టు ?

కొరవడిన మండల పరిషత్ నిఘా, ఇష్టారాజ్యంగా ఆన్‌లైన్ ?



ప్రజా పాలన దరఖాస్తు రశీదు

జీపీ / వార్డు కోడ్: 01 — దరఖాస్తు సంఖ్య: 3/13

శ్రీ / శ్రీమతి Sulla Renuka తండ్రి / భర్త పేరు: Komaiah గారి నుండి

మహాలక్ష్మి పథకం: ✓ రైతు భరోసా పథకం: ✓ ఇందిరమ్మ ఇండ్లు పథకం: ✓

గృహ జ్యోతి పథకం: ✓ చేయూత పథకం: ✗ కొరకు సమర్పించిన దరఖాస్తును స్వీకరించడమైనది

అధికారి సంతకం:

గ్రామం / మున్సిపాలిటీ: — పేరు: Sandeep Reddy

వార్డు నం.: 01 — హోదా: MO

మండలం: Chmd — ముద్ర:

జిల్లా: KNR

తేదీ: 30/12/23

సగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం!

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన ఆరు గ్యారంటీల హామీల దరఖాస్తులను మాత్రం ప్రజల నుండి అధికారికంగా తీసుకున్నారు. తీసుకున్న అట్టి చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామస్తుల దరఖాస్తులను మాత్రం వాటిని ఆన్‌లైన్ చేయడంలో అలసత్వం వహించారు. ఇష్టారాజ్యంగా అనర్హులతో ఆన్‌లైన్ చేయించడంతో సుమారు 100 కుటుంబాల దరఖాస్తులు కనిపించకుండా పోయాయి. ఇలా కంటికి కనిపించకుండా పోయిన ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు గుట్టు చప్పుడు కాకుండా, విషయాన్ని బయటకు రానివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొద్ది రోజులు గడిచిన తరువాత గ్రామంలో కొంత మందికి మాత్రమే ప్రజాపాలన ఆరు గ్యారంటీల హామీల అమలు వర్తించింది. ఇతరులకు మాత్రం ప్రభుత్వం నుండి అందాల్సిన గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ వంటి సహాయాలు అందకపోవడంతో అనుమానం వచ్చి విచారణ చేయగా విస్తు పోయే నిజాలు తెలిశాయి. తమ ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేసే క్రమంలో వాటిని ఎక్కడో వదవేశారని తెలిసింది. అప్పటికే ప్రజాపాలన దరఖాస్తులు చేసే ఆన్‌లైన్ సైట్ కూడా లాక్ చేయడంతో చేసేదేమి లేక బిక్క మొఖం వేశారు. తమ దరఖాస్తుల సమాచారం గురించి వచ్చి మండల పరిషత్‌లో విచారణ చేయగా తమ చేతిలో ఏమి లేదని తిరిగి ప్రభుత్వం మళ్ళీ ప్రజాపాలన దరఖాస్తుల రీఎంట్రీ సైట్ ఓపెన్ చేస్తే తప్ప తాము ఏమీ చేయలేమని సంబంధిత అధికారులు చేతులెత్తేశారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం, నిఘా లోపం, కంప్యూటర్ పరిజ్ఞానం లేని వారిచే ఆన్‌లైన్ చేయించడం వలన మండల వ్యాప్తంగా వందలాది మందికి అన్యాయం జరిగింది. ముదిమాణిక్యం గ్రామంతో బాటు నిత్యం గృహజ్యోతి తమకు వర్తించడం లేదని, విద్యుత్ బిల్ యధావిధిగా వస్తుందని మండలం లోని వివిధ గ్రామాల నుండి ప్రజలు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి ఆవేదన వ్యక్తం చేసి వెళ్తున్నారు. మండల పరిషత్ సిబ్బంది మాత్రం ప్రభుత్వం తిరిగి సైట్ ఓపెన్ చేసేంత వరకు తమ చేతిలో ఏమీ లేదని చెబుతున్నారని గృహజ్యోతి బాధితులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు.

**ముదిమాణిక్యం గ్రామ గృహజ్యోతి బాధితులకు న్యాయం చేయాలి**

**పోలోజు సంతోష్, గ్రామ తాజా మాజీ వార్డు మెంబర్**

తమ గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయించడంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన చాలా మందికి అన్యాయం జరిగిందని సుమారు 100 దరఖాస్తులను ఎక్కడో పోగొట్టారని తెలిసింది. అట్టి దరఖాస్తులను తిరిగి తీసుకొని ఆన్‌లైన్ చేయించాలని లేదంటే బాధితులకు న్యాయం జరిగేంత వరకు కరీంనగర్ కలెక్టరేట్ ముందు ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని ముదిమాణిక్యం గ్రామ తాజా మాజీ వార్డు మెంబర్, బీజేపీ నాయకులు పోలోజు సంతోష్ హెచ్చరిస్తున్నారు.



## రూ.2లక్షల రుణమాఫీ నిర్ణయంపై రైతులతో నగర కాంగ్రెస్ సంబరాలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుచున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తున్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీగలగుట్టపల్లిలోని బస్ స్టాప్ వద్ద రైతులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతుల ముఖంలో ఆనందం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మెతుకు కాంతయ్య, మాజీ సర్పంచన జంగపల్లి మల్లయ్య, పెంచాల లక్ష్మణ్ రావు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, హసీన, దండి రవీందర్, చింతపండు కనుకయ్య, కొమ్ము సతీష్, హజార్, కారోబార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాప రామకృష్ణను పరామర్శించిన బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రాజన్న సిరిసిల్ల బీజేపీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణను పరామర్శించారు. ఇటీవల సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరి గుండె ఆపరేషన్ చేయించుకున్న ప్రతాప రామకృష్ణ మియాపూర్‌లోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణను కలిసిన బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బండి సంజయ్‌తో పాటు వారణాశిలోని కాశీవిశ్వనాథ ఆలయ ప్రధాన పూజారి శ్రీకాంత్ మిశ్రా, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, జె.సంగప్ప తదితరులు ప్రతాప రామకృష్ణను కలిసిన వారిలో ఉన్నారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో ఆశీర్వచన్ కార్యక్రమం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్ నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థలలో ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించుటకై, చిన్నారుల్లో మార్పు, ఆత్మీయత అనుబంధాలను పెంపొందించే ఉద్దేశంతో విద్యార్థులచే తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం, అలాగే తల్లిదండ్రులు చిన్నారులకు ఆశీస్సులు అందించే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన గర్రెపల్లి మహేశ్వర శర్మ, రామాచార్యులు, విద్యాసంస్థల చైర్మన్ సొగని కొమురయ్యలు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశీర్వచనం తీసుకోవడం గొప్ప మానసిక బలాన్ని, దృఢ సంకల్పాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జె మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణి బొగ్గు గనులు అమ్ముతాం అంటే చూస్తూ ఊరుకోం

## -కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేస్తావా

## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

సింగరేణి బొగ్గు గనులు అమ్ముతాం అంటే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి కొప్పులీశ్వర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి కేవలం ఒక కంపెనీ కాదని, తెలంగాణ ఆర్థిక సామాజిక జీవనాడి అని, దక్షిణ భారతానికే వెలుగురేఖ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి సింగరేణి సంస్థ లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ కూడా దీనికి ప్రైవేట్ పరం చేయవలసినటువంటి ఒక దుర్మార్గమైనటువంటి ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, 9 సంవత్సరాల కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని ఒత్తిళ్ల వచ్చిన ఏ ఒక్క బొగ్గు గనిని కూడా ప్రైవేట్ పరం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిన నాయకుడు కేసీఆర్ అన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ, నిన్నగాక మొన్న బాధ్యతలు తీసుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో ఉన్న అనేక గనులతో పాటు సింగరేణి బొగ్గుగనులను కూడా వేలం వేయడానికి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరం అన్నారు. కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేస్తావా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలు నీకు పట్టవా, సింగరేణి బొగ్గు గనులు అమ్ముతాం అంటే చూస్తూ ఊరుకోమని, సింగరేణిలో ఇంచు స్థలం అమ్మినా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. సింగరేణి ప్రైవేటు పరం చేస్తే జంగు సైరన్ మోగిస్తామన్నారు. సింగరేణి కార్మిక సంఘాలు కూడా ఈ విషయంలో స్పందించాలని, గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ నోరు ఇవ్వాలని, వేలాన్ని కాంగ్రెస్ సపోర్ట్ చేస్తున్న తీరుపై మిత్రపక్షం సిపిఐ నేతలు ఏమంటారో చెప్పాలన్నారు. సింగరేణి మనదే, దాని ఫలితం మనదే అన్నారు. సింగరేణి కార్మికులారా మేల్కొనండి.. తెలంగాణ హక్కులకై పోరాడుదాం, కన్న తల్లి లాంటి సింగరేణిని కాపాడుకుందామని సింగరేణి కార్మికుల పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్‌లో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒరుగంటి రమణారావు, గంగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతుల మేలుకోరే సర్కార్

ఓదెల, ప్రభాత వార్త:




ఇది రైతుల మేలుకోరే సర్కార్ అని, సిఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర సర్కార్ రైతు రుణమాఫీకి ముందుకు రావడంతో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ.... రేవంత్ రెడ్డి సర్కార్ రైతు సర్కార్ అని అభిప్రాయపడ్డారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుందని అన్నారు. ఈ రుణమాఫీ రైతులకు ఊరటనని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల కోడ్ కారణంగా కొంత ఆలస్యమైనప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేయడం సంతోషకరమని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు రుణమాఫీ పై మాట్లాడిన మాటలు ఇప్పుడు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యాం అంటేనే బడుగు, బలహీన వర్గాలకు కార్మిక, కర్షకులకు మేలు చేసే ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కు కాంగ్రెస్ పార్టీ తరపున, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, మాజీ సర్పంచ్ పడాల రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి, గౌడ సంఘం జిల్లా నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి సదయ్య, వంగ శ్రీనివాస్, గోలి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణాల భాస్కర్ రెడ్డి, దొనకొండ మల్లారెడ్డి, కందుల అశోక్, నాగపురి రవి, తీర్థాల వీరయ్య, వంగ రాయమల్లు, అల్లం సతీష్, గడిగొప్పుల సంతోష్, మీనుగు సంతోష్, క్యాతం వెంకన్న, రాపెల్లి రాజయ్య, కొండ్ర లక్ష్మణ్, బండారి కుమార్, రాచర్ల రాకేష్, రాచర్ల ఓదెలు, గుడిగొప్పుల నరేష్, కుంచం మల్లయ్య, దొడ్డే శంకర్, మునజల రాజేశం, మిట్టపల్లి శంకర్, పిట్టల నర్సింగ్, రాచర్ల ప్రభాకర్, అజ్జు, రాజేశం, శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోగా రైతులందరికీ రూ.2లక్షల వరకు ఏకకాలంలో రుణ మాఫీ

## - ప్రకృతి వైపరిత్యాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం

## - హరీష్ రావు రాజీనామా పత్రాన్నిసిద్ధంచేసుకో

## - రైతు రుణ మాఫీతో సంబురాలు, రైతులకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు వెల్లడించారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీకి క్యాబినేట్ ఆమోదం తెలపడం పట్ల ఎమ్మెల్యే విజయ రమణా రావు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద స్థానిక రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వీట్లు పంపిణీ చేసి, సంబురాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఆగస్టు 15లోగా రైతులందరికీ రూ.2లక్షల వరకు ఏకకాలంలో రుణ మాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసిందని చెప్పారు. రుణ మాఫీతోపాటు ప్రకృతి వైపరిత్యాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల పంటల భీమా పథకాన్ని అమలు చేయబోతున్నామని అన్నారు. ప్రస్తుతం ఉన్న పంటల బీమా కోసం రైతు నయా పైసా చెల్లించకుండానే పంటల భీమా పథకం అమలు కానున్నదని స్పష్టం చేశారు. వర్షాకాలం పండించే సన్నవడ్లకు మద్ధతు ధరకు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామని తెలిపారు. పది సంవత్సరాలు క్రితం తెలంగాణ పేరిట అధికారంలోకి ఇచ్చిన కెసిఆర్ సర్కారు విడతల వారీగా రుణ మాఫీ తప్ప ఏకకాలంలో 2లక్షల రైతు రుణ మాఫీ చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఏ కాలంలో 2లక్షల రైతు రుణ మాఫీ చేయలేదని బిఆర్ఎస్ నేత హరీష్ రావు తన రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ రమణా రావు సవాల్ విసిరారు. రైతుల రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తోందని, సవాల్‌ను హరీష్ రావు నిలబెట్టుకోవాలని అన్నారు. రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను సిఎంరేవంత్ రెడ్డి అమలు చేస్తూ గతంలో వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. రైతన్నలను రుణ విముక్తి చేస్తూ ఏక కాల రుణ మాఫీకి శ్రీకారం చుడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జడ్పిటిసి బండారి రాంమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కదార్ల శ్రీనివాస్, పట్టణ కౌన్సెలర్లు నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, ఉప్పు రాజు, పాగాల శ్రీకాంత్, కొమిరిశెట్టి శ్రీకాంత్, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సందనవేని రాజేందర్ యాదవ్, ఏడెల్లి శంకర్, మందల సత్యనారాయణ, బొడ్డుపల్లి జగదీష్, సర్వర్ పాషా, కొమ్ము శ్రీనివాస్, రమేష్, ఆర్కుటి సంతోష్, కీరి రాజయ్య, గంగుల వెంకటేష్, గన్నమనేని తిరుపతి రావు, ఈర్ల స్వరూప, కొలిపాక శోభ, సంపత్, గుజ్జుల కుమార్, కొమ్ము అభిలాష్, దేవరకొండ రాజు, అస్లాం, అజ్గర్, తూముల శ్రీనివాస్, రైతులు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు తిరుమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# బండి సంజయ్ ఇంటి వద్ద నెలకొన్న ఉద్రిక్తత వాతావరణంను

## -ఇంటిని ముట్టడించిన విద్యార్థి సంఘాలు

## -విద్యార్థి యువజన సంఘం నేతల అరెస్ట్, పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కి తరలింపు

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులు భవితవ్యంపై నోరు మెదపని బండి సంజయ్‌కి కేంద్రమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్తంగా మండిపడ్డారు. ఆదివారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నీట్ యూజీసీ పరీక్షా అంశంపై స్పందించాలని కోర్టు నుండి ర్యాలీగా కరీంనగర్‌లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్యాంపు ఆఫీస్ ముట్టడి చేపట్టారు. పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర తోపులాట జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఎస్ఎస్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పిడిఎస్‌యూ, డివైఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కి తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ.. బండి సంజయ్‌కి మత రాజకీయాలపై ఉన్న శ్రద్ధ లక్షలాదిమంది విద్యార్థుల అంశంపై లేకపోవడం సిగ్గు చేటు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీకి నీట్ పేపర్ లీకేజీ అంశంపై ఛాయ్ పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించేలా బండి సంజయ్ మోడీని అడగాలని వారు డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించే వరకు పోరాటం ఆగదని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, ఏఐఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్‌ను పురస్కరించుకొని ఆదివారం వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారత రాజనీతిజ్ఞులలో అగ్రగణ్యుడు, గొప్ప విద్యావేత్త, మహోన్నత దేశ భక్తుడు, జాతీయ వాదానికి, జాతీయ సమైక్యతకు మారుపేరు, దేశం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా సమర్పించిన మహనీయుడు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని, అఖండ భారతవని కోసం ప్రాణాలను సైతం సర్పించి, భారత మాత ముద్దుబిడ్డ అని, ఆ మహనీయునికి శత కోటి వందనాలు తెలిపారు. ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చెలేగా, నహీ చెలేగా అని వారు ఇచ్చిన నినాదం వినగానే మన కళ్ళ ముందు కదులుతారని, దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహానేతని అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి, జమ్మూ కాశ్మీర్‌ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేతని అన్నారు. వారు ఇచ్చిన నినాదాన్ని దృష్టిలో ఉంచుకొని, భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 రద్దు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, ఎలిగేడు మండల అధ్యక్షులు కోదాటి రమణా రావు, కౌన్సెలర్ రాజమహంత కృష్ణ, పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, గుడ్ల సతీష్, కుక్క వంశీ, పిట్ట వినయ్, పోగుల రాజు, గాదాసి సతీష్, నక్క శ్రీనివాస్, కందుల రాజేందర్, మహేష్, వేణు తదితరులున్నారు.

# మూఢ నమ్మకాలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

నేత్రదానంపై అపోహలు, మూఢ నమ్మకాలు వీడి అందరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణా రెడ్డి, సదాశయ గౌరవ సలహాదారు నూక రమేష్, యైటింక్లయిన్ కాలనీ పట్టణ అధ్యక్షుడు వెల్ది అనంత రాములు పిలుపునిచ్చారు. జూలపల్లి గ్రామానికి చెందిన కొంకటి అంజయ్య (49) అనే సింగరేణి ఆర్జీ 2 ఎస్అండ్‌పిసి సింగరేణి ఉద్యోగి ఇటీవల హఠాన్మరణం చెందగా, దుఃఖంలో కూడా కుటుంబ సభ్యులు అంజయ్య నేత్రాలను దానం చేసి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేత్రదాతకు ఘనంగా నివాళి అర్పించారు. నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించారు. అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందిస్తూ, వారికి అభినందన జ్ఞాపికను ముఖ్య అతిథి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిటీ కమిషన్ సభ్యులు, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం స్థానిక క్లబ్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరై సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. క్లబ్ సభ్యులు ఘనంగా ఎమ్మెల్యే విజయ రమణా రావును సన్మానించారు. అనంతరం క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ ఉపాధ్యక్షులుగా డి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల రామేశ్వర రావు, కార్య నిర్వాహక కార్యదర్శిగా ముస్త్యాల రవీందర్, సాంస్కృతిక కార్యదర్శిగా దూడం రమేష్, కోశాధికారిగా అబ్దుల్ ఖాలీక్‌తోపాటు కార్యవర్గ సభ్యులుగా రాజేంద్ర ప్రసాద్, వీర లక్ష్మణ్, మైసయ్య, శ్రీధర్, దామోదర్ రావు, అశోక్ రావు, లక్ష్మణ్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రాజయ్య, సర్వయ్య, యుగంధర్‌లు వ్యవహరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు సభ్యులు అభినందించారు.

# శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన సీనియర్ పాత్రికేయులు సివి శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం మరణించగా, విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సివి శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు అంజత్ అన్న మహమ్మద్ అజీమ్ మరణించగా, వారి కుటుంబాన్ని కూడా రామగుండం ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# మాట తప్పని కాంగ్రెస్ పార్టీ



ఎలిగేడు, ప్రభాతవార్త :

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రతియతమ నాయకులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడానికి నిర్ణయం తీసుకున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, పెద్దపల్లి జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుక-రాజనర్సయ్యక, సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎలిగేడు మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, నర్సాపూర్ మాజీ ఉపసర్పంచ్ వల్లెర్ల వెంకటేష్, ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సిద్ధ తిరుపతి, ఎలిగేడు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు నెంబర్లు, గ్రామపార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు మెరుగు రమేష్, మహిళా అధ్యక్షురాలు కొండ విజయ, కోశాధికారి మెరుగు కనకయ్య, ఉపాధ్యక్షులు కొండ సత్యనారాయణ, కోడూరి రాజేశ్వర్, ప్రధాన సిరిపురం సత్యం, కార్యవర్గం సభ్యులు రుద్ర రాజేశం, అంది కనకయ్య, నాగుల వెంకటేశం, కోడూరి శ్రీనివాస్, భైరి భూమయ్య, బూర్ల ధనుంజయ, చిప్ప భాస్కర్, స్వతంత్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి తలపెట్టిన విజయ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా తిలక్ నగర్ మండల అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్, జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమన్న ఆధ్వర్యంలో తలపెట్టిన కార్యక్రమంలో రామగుండం బిజెపి నాయకులు నిర్వహించారు. దేశ ప్రజల విముక్తి కోసం, పూర్తి స్వతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం అందరికీ ఆదర్శనీయమని, అందరికీ ఆదర్శంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులతోపాటు బిజెపి సీనియర్ నాయకులు కొండపర్తి సంజీవ్, కోమల్ల మహేష్, చుక్కల రాములు, కొమ్ము స్వామి, జక్కుల ప్రవీణ్, శివరామకృష్ణ, పెండ్యం సత్యనారాయణ, విశ్వనాథ్, పంగ రవి, ఆకాష్ గౌడ్, రెవెల్లి పద్మ, తడిగొండ నరసయ్య, వకులాభరణం కిషోర్, భాస్కర్, తోకల రాజు, చెన్నూరి రమేష్, గోపగోని రాకేష్, రమేష్, రాజా, అంకార్, భరత్, రాజు, కుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్, రవి తదితరులున్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసే పేకాట ఆడుతున్న ఐదుగురిని శనివారం సాయంత్రం అరెస్టు చేశారు. రుద్రంగి ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు పారిపోగా మరో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 20990 రూపాయలు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అక్కడ పేకాట ఆడుతున్న మొత్తం 10 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గందు సంజీవ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావుల చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిని నర్సింగ్‌యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ పార్టీ కాంగ్రెస్, రైతు సంక్షేమం కోరే నిరంతరం పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ, రైతులకు ఆగస్టు 15న పెద్ద ఎత్తున రైతు రుణమాఫీ చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి శ్రీధర్‌బాబుకి, ఎమ్మెల్యే విజయరమణారావు కి రైతుల పక్షాన, జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఆదవాల తిరుపతి, బండి స్వామి, సిరికొండ కొమురయ్య, చిదురి శ్రీనివాస్, మానుమండ్ల శ్రీనివాస్, అమరగాని లింగయ్య, కందుకూరి అంజయ్య, కొమ్ము పోచాలు, ఈర్ల స్వామి, పాతకుల మహేష్, అతిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ 71వ వర్ధంతి



జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే దేశం- ఒకే జండా ఉండాలని శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధే వారి లక్ష్యం అని వారు స్థాపించిన జన సంఘ్ భారతీయ జనతా పార్టీగా అవతరించి 2 ఎంపీ స్థానాలు మొదలుకొని నేడు దేశాన్ని పాలించే స్థాయికి ఎదిగి, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మెండె రాజయ్య, సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము ఐలయ్య, గద్దం తిరుపతిరెడ్డి, సాయిల్ల రాజమల్లు, శక్తి కేంద్ర ఇన్చార్జి మల్లెత్తుల ఆంజనేయులు, బూత్ అధ్యక్షులు బొజ్జ అంజయ్య, గంగారెడ్డి, మారం ఐలయ్య, గణవేణ అజయ్, బొజ్జ రమేష్, కళ్లెం రమణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధూళికట్ట లో ఓ వ్యక్తి మిస్సింగ్

ఎలిగేడు, ప్రభాతవార్త : ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన కొండ తిరుపతి యాదవ్ 38 అనే వ్యక్తి శనివారం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని తిరుపతి భార్య ఆదివారం జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు జూలపల్లి ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఎవరికైనా ఇతని ఆచూకీ తెలిస్తే 6309345672 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏపీ 15 ఏడి 7354 బైక్ మీద వెళ్లాడని తెలిపారు.



చొప్పదండి వార్త

# లక్ష్మీపూర్ అధ్యక్షురాలిగా మ్యాకల లావణ్య

## కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్

మానకొండూర్, ప్రభాతవార్త :



పాడి రైతుల సంక్షేమమే కరీంనగర్ డెయిరీ లక్ష్యమని కరీంనగర్ డెయిరీ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్ అన్నారు. ఆదివారం మానకొండూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామ పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షురాలిగా మ్యాకల లావణ్య, డైరెక్టర్లు ఎడ్ల లక్ష్మీ, కాల్వ ఐశ్వర్య నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్ పాల్గొని



మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామంలోని పాడిరైతులు పాడి పరిశ్రమ, వ్యవసాయం ద్వారా రోజురోజుకు ఎంతో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ఏడాది కాలంలో సుమారు 80లక్షల రూపాయలను విక్రయించడం జరిగిందన్నారు. పాడి రైతులు అభివృద్ధి కోసం కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్య క్రమంలో లక్ష్మీపూర్ ఇంచార్జ్ బాబు, సూపర్‌వైజర్ జక్కుల కుమార స్వామి, సంస్థ కార్యదర్శి పాదం జయరాజు, డైరెక్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

# మరో చిన్నారికి విద్యా ఫౌండేషన్ చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతిచెందగా ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతోవిద్యా ఫౌండేషన్ ఆ కుటుంబానికి చేయూతనందించి ఆ చిన్నారిని విద్యా భవిష్యత్తుకు మేమున్నామని భరోసా కల్పించింది.ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని 1వ వార్డుకు చెందిన బీసవేనిఅంజి గత మూడు సంవత్సరాల క్రిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన మృతితో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కుంటుంది. ఆయనకు ఐదు సంవత్సరాల చిన్న కూతురు తల్లి నానమ్మల వద్ద ఉంటుంది. వారు విద్యా ఫౌండేషన్‌ను సంప్రదించడంతో ఆమె చదువు పూర్తి అయ్యేంతవరకు విద్య ఫౌండేషన్ ముందుకు వచ్చింది.దాతల సహకారంతో తమ ఫౌండేషన్



ఆధ్వర్యం లో చదువుకు ఆపన్న హస్తం అందిస్తామని విద్యా ఫౌండేషన్ ఛైర్మన్ పచ్చునూరి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కటుకం నారాయణ, దాసరి మునిందర్, పైడమహేష్, వల్లాల జగన్, మహేషుని మల్లేశం, బొద్దుల వెంకటేశం, ఫౌండేషన్ దాతలు కొంజర్ల రవి, శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యులను కఠినంగా శిక్షించాలి

నార్కట్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త

వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తు ఆర్థిక అవసరాల నిమిత్తం తమ భూములను కౌలుకు ఇచ్చి అక్కడే వెట్టి చాకిరి చేస్తున్న వారిపై అత్యాచారాలు, అరాచకాలు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించి మరెవరు ఆ ఆలోచన కూడా చేయకుండా ఉండేవిధంగా బుద్ధి చెప్పాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి డిమాండ్ చేశారు.చెంచు మహిళ సామూహిక అత్యాచారం, మానంలో డీజిల్ పోసి కాల్చి చంపిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండిస్తూ విలేకరులతో మాట్లాడారు.నాగరికతకు కూతవేటు దూరంలో ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలిచింతలపల్లి గ్రామంలో అమాయకులైన ఆదివాసీలు దాదాపు నాలుగైదు వేల మంది ఉన్నారని.వారి అవసరాలను గుర్తించి బలహీనతలను సొమ్ము చేసుకుంటున్న బండి వెంకటేశ్ మరియు అతనికి సహకరిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, అన్యాయం అని ఎదురిస్తే ఇంతటి ఘాతుకానికి పాల్పడతారా అని ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు.కాట్రాజు ఈశ్వరమ్మ కూలి డబ్బులు పెంచాలని అడిగినందుకు చిత్రహింసలు పెట్టి ఆమెను అతి క్రూరంగా చంపడం విషాదకరమైన సంఘటన అని , అందుకు బాధ్యులపై కేసు నమోదు చేసి నిర్బంధించాలని, తగిన శాస్తి చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

నార్కట్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త



బొగ్గు బ్లాకులను సింగరేణి కి కేటాయించకుండా వాటిని వేలం వేయడం సరైనది కాదని సిపిఐఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరిలు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సొంత రాష్ట్రం నుండి మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి తెలంగాణకు అన్యాయం చేసినట్టేనని, అందులోనూ ఉప ముఖ్యమంత్రి భట్టి వేలంపాట కార్యక్రమంలో పాల్గొనడం మరింత ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.ఒక వైపు బ్లాకులను వేలం వేస్తూనే మరోవైపు సింగరేణిని ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి బుకాయిస్తున్నారని పేర్కొన్నారు.వెంటనే వేలంపాటను రద్దు చేసి రాష్ట్రంలో బొగ్గు గనులను సింగరేణికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణతో కార్మికులకు ఉరితాడు వేసినట్లవుతుందని , దీంతో సింగరేణి నష్టాల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ డిమాండ్ తీర్చకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అందులో కవులు కళాకారులు పాల్గొనాలని అన్నారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి నాగరాజు, దండు శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

చిట్యాల రూరల్, జూన్ 23, ప్రభాతవార్త:

జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కశ్మీర్ విషయంలో ముఖర్జీ దేశంలో ఒకటే జెండా ఒక్కరే ప్రధాని ఒకటే శాసనం ఉండాలని కృషి చేశారని గుర్తుచేశారని ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ గరిషె నరేష్, బూత్ అధ్యక్షులు రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి, నీల నరసింహ, సింధం లింగస్వామి, కళ్లెం రమేష్, రెడపాక రాజశేఖర్, బండ నవీన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని మాల సామాజిక వర్గం ఆధ్వర్యంలో పోచమ్మబోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయబద్ధంగా ఏకరూప దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకుని పురవీధుల గుండా శోభయాత్రను నిర్వహించారు. బోనాలను వేప రెమ్మలతో పసుపు కుంకుమలతో అందంగా అలంకరింపజేశారు. మొదటి బోనం మాల సంఘం అధ్యక్షులు గొల్లపల్లి మోహన్ బాగ్య దంపతులు ఇంటి నుండి బయలు దేరింది మహిళలందరూ పోచమ్మను కొని ఆడుతు బోనాలను ఎత్తుకోగా బైండ్ల డప్పుల సప్పుడు డప్పుల సప్పులతో ఆటపాటలాడుతూ పుర వీదుల గుండా బోనాలను పోచమ్మగుడి వద్దకు తీసుకుని వచ్చి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు సామాజిక వర్గం మహిళలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:




రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి క్యాబినెట్లో రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల పరిధిలోని రేణికుంట గ్రామంలోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు గ్రామశాఖ అధ్యక్షులు ఎలుక రాజు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు,రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పరికరాలను పంపిణీ చేసిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో స్కూల్ పిల్లలకు షటిల్ బ్యాట్లు, కాక్‌లు, క్రికెట్ బ్యాట్లు, క్రికెట్‌బాల్స్‌ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవర్చుకోవాలని, దీంతో పిల్లల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల పట్ల ప్రోత్స హించాలన్నారు.

# రాజకీయంగా ఎదుర్కొలేకనే సహకార సంఘం రద్దు

**భే షరతుగా సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి : మాజీ చైర్మన్ చింతల**

*చౌటుప్పల్, జూన్ 23 ప్రభాతవార్త*

చౌటుప్పల్ సహకార సంఘం చైర్మన్‌గా చింతల దామోదర్‌రెడ్డితో పాటు డైరెక్టర్లును అక్రమంగా సస్పెన్షన్ చేస్తూ దొడ్డి దారిలో కాంగ్రెస్ డైరెక్టర్‌ను చైర్మన్‌గా చేయడంను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సింగిల్‌విండో కార్యాలయం ముందు సింగిల్‌విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, డైరెక్టర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామొదర్‌రెడ్డి మాట్లాడుతూ తనను రాజకీయంగా ఎదుర్కొలేకనే ఎలాంటి తప్పు చేయని తన పాలకవర్గంను దొడ్డి దారిన సస్పెన్షన్ చేయడం దారుణమన్నారు. జిల్లా సహకార అధికారి అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ తాము చేసిన తప్పేంటని అడిగితే కాంగ్రెస్ పార్టీలోకి రావాలని తమపై ఒత్తిడి తీసుకువచా ్చడన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకార సంఘం సర్వసభ్య సమావేశాలను నిర్వహించలేదని, మార్చిలో ఎన్నికల కోడ్ ఉన్నందున జూన్ 8వ తేదీన సుమారు 800 మందితో జనరల్ బాడీ సమావేశం నిర్వహించామన్నారు. ఎలాంటి విచారణ చేయకుండానే, నోటీసులు జారీ చేయకుండానే తమ పాలకవర్గంను రద్దు చేస్తూద జిల్లాలో సహకార సంఘాలను బ్రస్టు పట్టిస్తు ్నారన్నారు. ఎలాంటి తప్పు చేయని తమను సస్పెన్షన్ చేసిన డిసిఓ తమ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్లు దుబ్బాక శశిధర్‌రెడ్డి, దొడ్డి శ్రీశైలం, పబ్బతి వెంకటేశం, దౌడి బాలరాజు, పాంగోతు సూర, గుండెబోయిన రూపమ్మ, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాసిపేట కృష్ణ, గుండెబోయిన వెంకటేశం, దయాకర్‌చారి, ఊడుగు మల్లేశం, ఉప్పు కృష్ణ, కొత్త పర్వతాలు, సుర్కంటి రాంరెడ్డి, తూర్పునూరి మల్లేశం, పర్నె శ్రీధర్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, విజయ్, వరగంటి రాజు, లక్ష్మయ్య, శాగ మల్లారెడ్డి, పపన్, శ్రీకాంత్, ఆంజనేయులు, బాతరాజు మహేష్, లింగస్వామి, శంకర్‌రెడ్డి, యాదయ్య, జనార్ధన్‌రెడ్డి, రమేష్, ఆకాష్‌రెడ్డి, గణేష్, సుందర్, వరుణ్, నాగరాజు తదితరులున్నారు.

# ఘనంగా బలిదాన్ దివాస్ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 23 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో డా॥శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని బలిదాన్ దివాస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ మాట్లాతడుతూ బిజెపి మూల సిద్ధాంతాలు గల భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా॥శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ భారత రాజ్యాంగ పరిషత్‌లో దేశ వ్యాప్తంగా వివిధ వర్గాల నుంచి ప్రతినిధులను తీసుకని కమిటీని ఏర్పాటు చేశారన్నారు. అందులో అఖిల భారత షెడ్యూల్ కులాల ప్రతినిధిగా డా॥బిఆర్.అంబేద్కర్‌ను, అఖిల భారత కార్మికుల సంఘం నుంచి బాబు జగ్జీవన్‌రావు, హిందూ మహా సభలలు నుంచి ఎంఆర్.జయశంకర్‌తో పాటు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ప్రతినిధులుగా కొనసాగారన్నారు. భారత మొట్ట మొదటి పరిశ్రమల శాఖా మంత్రిగా డా॥శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బాధ్యతలు నిర్వహించారన్నారు. కాశ్మీర్‌లోని ఆర్టికల్ 370ని రద్దు చేయాలని, దేశంలో ఒకే జెండా, ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం ఉండాలన్న ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్, నహీ చలేగా అంటూ సమైక్య భారత కోసం ముఖర్జీ బలంగా పోరాడి తన ప్రాణాలను సైతం వదిలాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయులు నందగిరి జగత్‌కుమార్, బండమీది కిరణ్, సంపతి సుధాకర్‌రెడ్డి, కట్కూరి లక్ష్మి వెంకటేశం, రాపర్తి ప్రదీప్, జక్కర్తి నర్సింహా, సుర్వి వెంకటేశం, ఉష్కాగుల గిరిబాబు, గుండెపంగ భిక్షపతి, గంజి సునిల్, సుర్వి లింగస్వామి, గూడూరు మంజునాథ్‌రెడ్డి, సిలివేరు వెంకటేశం , చింతల గణేష్, గూని అశోక్, చాడ అంజయ్య, ఉప్పల నరేష్, సదరురపల్లి వెంకటేశం మారసాని సాయి, బద్దం శివ, గవ్వల శివప్రసాద్ తదితరులున్నారు.



# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 23 ప్రభాతవార్త*

జన సంఘ్ వ్యవస్థాపకుడు డా॥శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఆదివారం బిజెపి మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో తంగడపల్లి రోడ్డు చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే ప్రజా ఏక్తా భారత్ నినాదంతో కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, ముఖర్జీ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తూ అమరులైన ముఖర్జీ ఆశయ సాధనే లక్ష్యంగా పాటుపడాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, పట్ట ్ణ కమిటీల అధ్యక్షులు చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి , కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, ఆలె చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, అశోక్, ధనుంజ య్య, ఐలయ్య, పాండు, కుమార్, అశోక్, జనార్ధన్, కంచర్ల వెంకట్‌రెడ్డి, ఎర్ర గణేష్, శేఖర్‌రెడ్డి, దుర్గయ్య, ప్రవీణ్, మొగిలయ్య, రాజశేఖర్, బాతరాజు లింగ స్వామి, గోశిక నరహరి తదితరులున్నారు.



# విద్యను వ్యాపారమయం చేయవద్దు

## యునివర్సల్ కిడ్జ్ స్కూల్ ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, జూన్ 23 ప్రభాతవార్త*

విద్యను వ్యాపారమయం చేయవద్దని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 17వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ కిడ్జ్ స్కూల్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు, బొడిగె బాలక్రిష్ణ, మాజీ ఎంపిపి చిక్కా నర్సిహా, చింతల సాయిలు, ఎజాస్, ఎండి. ఖలీల్, రాకేష్‌రెడ్డి, రాఘవేందర్, శ్రీశైలం, వీరమల్ల సత్తయ్య, అంజయ్య, పాఠశాల నిర్వాహకులు కానుగుల వెంటకయ్య, సత్యవతి తదితరులున్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*బీబీనగర్, జూన్ 23 ప్రభాతవార్త*



బీబీనగర్‌లో ఆదివారం జరగిన ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు దుర్మరణం చెందాడు. ఎస్ఐ ఎన్.రమేష్ తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీదేవిగూడెం చెందిన జిలకపల్లి ప్రవీణ్(27) స్థానిక మాంటిసోరి పాఠశాల బస్ డ్రైవర్‌గా పనిచేస్తు న్నాడు. తన మోటార్ సైకిల్‌పై ఆదివారం మధ్యా హ ్నం సమయంలో బీబీనగర్ నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఎపి 39 టిఈ 2289 ల్యాంకర్ లారీ మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

# నిర్మల పాఠశాలలో అత్మీయుల అపూర్వ కలయిక

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 23:*




హాలియా నిర్మల ఉన్నత పాఠశాల 2003-04 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనాన్ని అదివారం ఘనంగా నిర్వహించారు. 20 ంవత్సరాల తరువాత అందరూ కలవడంతో ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని అనందంగా గడిపారు. ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంట్లతో బహుకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, సత్యనారాయణ, డొమినిక్, కమృద్దీన్, మేరీరాణి సిస్టర్, రాజశ్రీసిస్టర్, వెల్మ సిస్టర్, పూర్వ విద్యార్థులు బండి రమేష్, నరేష్, మధుకర్‌రెడ్డి, కొండల్, ప్రభాకర్, రవి, కరుణాకర్, భవాని, మానస, రమ్య, ధరణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుధాఘాతంలో గేదె మృతి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



విద్యుదాఘాతంలో గేదె మృతి చెందింది. ఆదివారం మండలంలోని వెల్దేవిలో రైతు పిల్లి వెంకన్నకు చెందిన గేదె మేత కోసం గ్రామ ముత్యాలమ్మ గుడి వద్దకు వెళ్లింది. మేత మేస్తూ ట్రాన్స ఫార్మర్ ఎర్త్ వర్‌కై తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రూ.40వేల విలువైన గేదె మృతి చెందిందని, తనకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు.

# విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

*కేతేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో విద్యుత్‌షాక్‌తో రెండు గేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన గోసుల వెంకన్నకు చెందిన పాడి గేదెలు మేత నిమిత్తం చిమట ఆంజనేయులు పొలంలోకి వెళ్ళగా అక్కడ వున్న విద్యుత్ నియంత్రిక వద్ద షాక్‌కు గురై మృతి చెందాయి. గోసులు వెంకన్నకు రూ. లక్షా ఇరవై వేల మేరకు నష్టం వచ్చిందని తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

## విద్యుత్ షాక్‌తో మేక మృతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన కూకట్ల కుమార్‌కు చెందిన మేక ఆదివారం విద్యుత్‌షాక్ గురై మృతిచెందింది. గ్రామపంచాయితీ పరిధిలోని శాస్త్రుల్లపల్లె గ్రామపంచాయితీ శివారులో గొర్రెలు, మేకలు మేత మేస్తుండగా ఫీడర్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైరు తగిలి విద్యుత్ షాక్ గురై మేక మృతిచెందింది. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు అధికారులను కోరారు.

## అఖిల బారత యాదద మహాసభ సమావేశం విజయవంతం చేయండి

### - జిల్లా ప్రధానకార్యదర్శి యూపి యాదవ్

మంథని - ప్రభాతవార్త



ఈనెల 30న మంథని పట్టణ శివారులోని గోదావరితీరంలో నిర్వహించే అఖిల భారత యాదవ మహాసభ సమావేశంను యాదవ సోదరులు విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రదాన కార్యదర్శి ఉడుత పర్వతాలు యాదవ్ కోరారు. గోదావరి నదీ తీరంలో నిర్వహించే ఈ సభలో మండల కమిటీలు, యువజన కమీటీలు నిర్మాణం జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅథితులుగా రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సభను విజయవంతం చేని రానున్న స్థానిక సంస్థల్లో యాదవుల బలం నిరూపించుకోవాలన్నారు.

## మంథనిలో వైభవంగా ఇంటింటికి వాసవి భజన

మంథని - ప్రభాతవార్త



ఇంటింటికి వాసవి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మంథని పట్టణంలోని వాగుగడ్డ వీధికి చెందిన కుక్కడపు సుమతి శ్రీనివాస్ నివాసంలో ఘనంగా వాసవిభజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే ఇంటింటికి వాసవి కార్యక్రమం విజయవంతంగా సాగుతుంది. కుక్కడపు సుమతి శ్రీనివాస్ నివాసంలో జరిగిన ఇంటంటికి వాసవి కార్యక్రమంలో పట్టణంలోని మహిళలు ఆర్యవైశ్యసంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వైద్యులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సాయికిరణ్‌ను దహోగాంలో హత్యచేసిన నిందితులు అరెస్టు

### -వివరాలు వెల్లడించిన కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ

కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :

మానకొండూర్‌కు చెందిన సాయికిరణ్‌ను దహోగంలో హత్యచేసిన నలుగురు నిందితులను మానకొండూరు పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ ఆదివారం వెల్లడించారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలానికి చెందిన అనంతోజు సాయికిరణ్ (29)కు 2016వ సంవత్సరంలో అనూషతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. వీరు గతంలో సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలోని ఒక కోళ్ళఫారం నందు కూలీగా పనిచేస్తూ, అక్కడే కుటుంబంతో ఉంటూ జీవనం సాగిస్తుండేవాడని, అదే ఫారంలో పనిచేస్తున్న భార్యభర్తలైన బట్టి శ్రీనివాస్, బట్టి సునీతతో స్నేహం ఏర్పడిందని, దానిని ఆసరాగా తీసుకున్న మృతుడు సాయికిరణ్ బట్టి సునీతతో అసభ్యంగా ప్రవర్తించేవాడని, దీనికి గాను సాయికిరణ్, బట్టి శ్రీనివాస్ మధ్య గతంలో గొడవ కూడా జరిగిందని, దీంతో అక్కడ పని మానేసి మానకొండూర్‌కు వచ్చి ఒక సామిల్ నందు కూలీగా పనిచేశాడని ఏసీపీ వివరించారు. గత ఏప్రిల్ నెల 18న ఇంట్లో నుంచి పనికి అని వెళ్ళిన భర్త సాయికిరణ్ తిరిగి ఇంటికి రాలేదని మృతుడి భార్య అనంతోజు సునీత మానకొండూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గతంలో జరిగిన గొడవలు కారణంగా బట్టి సునీత, బట్టి శ్రీనివాస్‌లపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొనగా కేసు నమోదు చేసిన మానకొండూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గత ఏప్రిల్ 18న ఇంట్లో నుంచి పనికని బయటకు వెళ్ళిన మృతుడు సాయికిరణ్ గతంలో పనిచేసిన సిద్ధిపేటలోని పౌల్ట్రీ ఫారం వెళ్ళాడని, అక్కడున్న బట్టి శ్రీనివాస్, సునీతతో గొడవకు దిగాడని, వారి మధ్య జరిగిన గొడవలో సాయికిరణ్‌కు గాయమై రక్తస్రావమైందని, ఈ విషయం పౌల్టీ యజమాని మృతుడి భార్య అనంతోజు అనూషకు ఫోన్‌లో తెలిపాడని తేలిందన్నారు. గొడవ అనంతరం నిందితులు ఇద్దరూ అక్కడి నుంచి తమ స్వగ్రామమైన కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం బరెగూడ గ్రామానికి వెళ్ళిపోయారని, అయినప్పటికి మృతుడు బట్టి శ్రీనివాస్, బట్టి సునీతలకు ఫోన్‌కాల్స్ చేస్తూ వేధించసాగాడని, విసిగిపోయిన దంపతులిద్దరూ సాయికిరణ్‌ను అడ్డు తొలగించుకోవాలనుకున్నారని, పథకం ప్రకారం సునీతచే సాయికిరణ్‌కు ఫోన్ చేసి దమోగాంకు పిలిపించారని, గత ఏప్రిల్ 19న సాయికిరణ్ రాత్రి సమయంలో అక్కడికి చేరుకోగానే ముందే వసుకున్న పథకం ప్రకారం ఏ1.బట్టి శ్రీనివాస్, ఏ2 బట్టి సునీత, ఏ3.తమ్మిడి గంగారం, ఏ4.భీమంకర్ శ్యామ్‌రావులు కర్రలతో విచక్షణారహితంగా దాడిచేసి అనంతోజు సాయికిరణ్‌ను హత్య చేశారని, మృతదేహాన్ని అక్కడే చుట్టుపక్కల ఉన్న పాడుబడిన వ్యవసాయ బావిలో పడేసి మరుసటి రోజు మహారాష్ట్రకు పారిపోయారని తేలిందన్నారు.

దాదాపు రెండు నెలలు శ్రమించి నిందితులను పట్టుకుని అరెస్టు చేసి వారిపై 302,201, 120 -బీ, రెడ్‌విత్ 34 ఐపీసీ సెక్షన్‌ల ప్రకారం కేసు నమోదు చేసి ఆదివారం నలుగురు నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి వారికి 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించగా నిందితులను జైలుకు తరలించారని తెలిపారు. నిందితులను పట్టుకొనుటకు కృషి చేసిన మానకొండూర్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్, సిబ్బందిని అభినందిస్తున్నట్లు ఏసీపీ వెంకటరమణ తెలిపారు.




## నిధుల మంజూరు పట్ల హర్షం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ పెద్ద చెరువు మరమ్మతులకై నిధులు మంజూరు చేయించడం పట్ల రైతులు, కాంగ్రెస్ నాయకులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు, నాయకులు మాట్లాడుతూ ఆత్మకూర్ పెద్ద చెరువు మరమ్మతుల నిమిత్తం రూ. 19 లక్షలు మంజూరు చేయించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపి, శాలువతో సత్కరించారు. నిధులు సక్రమంగా వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నేరేళ్ళ శ్రీదర్, కాటిపెల్లి ప్రదీప్, మగ్గిడి భూమారెడ్డి, చిలివేరి దిలీప్, తిప్పిరెడ్డి జీవన్‌రెడ్డి, మాసం చిన్నరాజం, అనిరెడ్డి బాలరాజు, కాటిపెల్లి నరేష్, గుర్రాల రాము, మాకునూరి రాజేష్, కానకట్లు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఎమ్మెల్సీ బల్మూరి భరోసా

కమలాపూర్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గ ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షులు బోయిని హనుమాన్ ప్రసాద్ తండ్రి బోయిని కుమారస్వామి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ ఆదివారం కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హనుమాన్ ప్రసాద్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంట కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆదివారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ని వాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మండల అధ్యక్షులు బొంగోని ఎల్లయ్య, నేతలు మాడ విజేందర్ రెడ్డి, గోపినాథ్, శ్రీమంతుల సురేష్, రాచర్ల అనిల్, ఉయ్యాల రమేష్, బండి సంపత్, ఎలుబాక చారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా వాస్తవాలు రాయాలి

**-కేయూ దూరవిద్యాకేంద్రం**

**డైరెక్టర్ ప్రొ.రామచంద్రం**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త :* ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కేయూ దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ.వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూరవిద్య కేంద్రంలోని జర్నలిజం (రెగ్యులర్) విభాగంలో 2022-24 విద్యాసంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కేయూ జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ప్రొ.వల్లూరి రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు సమాజంలో చోటుచేసుకున్న పరిణామాలను ఉన్నది ఉన్నట్లుగా రాయాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్‌తోపాటు స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్‌తో పాటు దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించుకునేలా సంబంధిత దూరవిద్యా కేంద్రం అధికారులకు ఆదేవాలు జారీ చేస్తామన్నారు. ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకొని జర్నలిజం విద్యార్థులు రేడియో పాటలను రికార్డు చేయడంతోపాటు ఎడిటింగ్ చేయడంతోపాటు మీడియాలో వచ్చే




వార్తలను కూడా రికార్డ్‌చేసి ఎడిటింగ్ చేసినటువంటి ప్రక్రియలో మెలకువలను నేర్చుకోవాలన్నారు. ఈ దేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు పరిణామాలను ఆకలింపు చేసుకొని వాస్తవాలను ప్రతిపాదికన వార్తలు రాయాలని అన్నారు. గొంతులేని వారి గొంతుకగా మీడియా పనిచేయాలని ఆచార్య రామచంద్రం అన్నారు. కేయూ జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం ఇప్పుడు కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని, కొన్ని మీడియా సంస్థలు పెట్టుబడికి కట్టుకథల వార్తలు రాస్తున్నారని నిశితంగా విమర్శించారు. జర్నలిజం కోర్సు ఎంచుకున్న విద్యార్థులు అదృష్టవంతులని సమాజంపట్ల జర్నలిస్టుల నిశిత దృష్టి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ కమ్యునికేషన్ ఉన్న జర్నలిజం విద్యార్థులకు మీడియా సంస్థల్లో ఉద్యోగాలు వస్తున్నాయని, ప్రతీ సంవత్సరం 15మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ లభిస్తుందని, కేయూ జర్నలిజం విద్యార్థులకు గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ తెలిపారు. రెగ్యులర్ దూరవిద్య కేంద్రాల్లో కూడా జర్నలిజం కోర్సులలో అడ్మిషన్లు పెరిగాయన్నారు. దూరవిద్యాకేంద్రం ఆధీనంలో ఉన్న మీడియా యూనిట్, స్పోకెన్ ఇంగ్లీష్, ల్యాబ్, గ్రంథాలయంలను జర్నలిజం రెగ్యులర్ విద్యార్థులు వినియోగించేలా అనుమతి ఇచ్చినందుకు డాక్టర్ సంగని మల్లేశ్వర్ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొ.రామచంద్రంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహరాములు, డాక్టర్ డి.శ్రీకాంత్‌యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూరవిద్య కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థి నాయకులు సురేష్, మానస, శివకృష్ణ, అన్నపూర్ణతోపాటు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# డీసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన బంజారా ఐక్యవేదిక నాయకులు

*జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :*



జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను జనగామ జిల్లా బంజార ఐక్యవేదిక నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు స్వాగత సుమాంజలులు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక బంజార ప్రజల ఇబ్బందుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అమాయక గిరిజనులపట్ల సూచనలు, సలహాలు అందించాలని, జాతి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ వాంకుడోతు అనిత, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు అజ్మీరా స్వామినాయక్, భిక్షపతి నాయక్, మిట్యానాయక్, కాలురాం నాయక్, రవినాయక్, శంకర్‌నాయక్, మూర్తి, జితేందర్, కీమ్లా నాయక్, లక్ష్మణ్‌నాయక్, ఉద్యోగ నాయకులు కిషన్, హరిలాల్,వీర్యానాయక్, బిక్కునాయక్,లాల్యా నాయక్, రవి, భికోజీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

*తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :*



బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ 71ఏళ్ల క్రితం ఈరోజు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ నిర్బంధంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్నుమూశారని, ప్రతిపక్ష నాయకుడిగా జమ్మూకాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్‌చేస్తూ 1950లో ఆయన ఇచ్చిన ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నినాదం దేశాన్ని తట్టిలేపిందని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, కొన్నె రాజు, బీజేవైఎం నాయకుడు పెద్దబోయిన రాజు, బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలక వర్గానికి ఘన సన్మానం

*తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని మరియపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామానికి చేసిన సేవలను గుర్తించి ఆగపే బాప్టిస్ట్ చర్చి ఫౌన్డరన ఏనుగుల చిరంజీవి, సంఘం కార్యశోధకుల ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ బీరెడ్డి జార్జిరెడ్డిని ఉపసర్పంచ్ చాట్ల జోసెఫ్, పాలక వర్గ సభ్యులను, గ్రామకార్యదర్శి ఆమనగంటి మహేందర్‌ను ఆదివారం శాలువా లతో సన్మానించారు. కార్యక్రమంలో ఆగపే ఇంటర్ ఫేత్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె.ఎం.జాన్, సభయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సామాజిక సేవలో నిత్య కృషివలుడైన కెఎం.జాన్ చేసిన సేవలకు గుర్తుగా మరియ పురం గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామ పాలక వర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది అందరు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరుచేసి ఎస్జీటీలకు ప్రమోషన్లు కల్పించాలి

**-టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరుచేసి ఎస్జీటీలకు ప్రమోషన్లు కల్పించి ఎస్జీటీలకు న్యాయంచేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ (పీఎస్‌హెచ్‌ఎం) పోస్టులు మంజూరు చేయకుండా మాట తప్పారని, ప్రస్తుత ప్రభుత్వమైనా అట్టి పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్జీటీలకు పదోన్నతి ఇచ్చి భర్తీ చేయాలన్నారు. విద్యారంగంలో ప్రాథమిక పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రాథమిక స్థాయిలో విద్యసరిగ్గా అందితేనే ఆ విద్యార్థి భవిష్యత్‌లో రాణిస్తాడని, దాని కొరకు ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు, ప్రతీ తరగతికి ఉపాధ్యాయుడు చొప్పున స్టాఫ్ ప్యాటర్న్ ఉండాలని అన్నారు. అందువల్ల గత ప్రభుత్వం హామీ ఇచ్చినవిధంగా పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి పీఎస్‌హెచ్‌ఎం అర్హతల విషయంలో ఎన్‌సీటీఈ విధించిన నిబంధనలను సవరించి డీఈడీ, బీఈడీ అర్హతలు కలిగిన ఎస్జీటీలకు కామన్ సీనియారిటీ పద్ధతిలో ప్రమోషన్లు కల్పించి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలో ప్రమోషన్ పొంది విధులలో చేరిన వారి ఖాళీలను గుర్తించి మిగిలిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా భర్తీ చేసి పాఠశాలల్లో ఖాళీలు లేకుండా చూడాలని, ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని గాడిన పెట్టాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించిన సింగపురం ఇందిర

*రఘునాథపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఆర్‌వీఎస్ కాంప్లెక్స్ వద్ద నూతనంగా జిల్లాలోనే మొదటిసారిగా అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను ఆదివారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పార్లర్‌లో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన మిషన్‌లను ఆమె పరిశీలించారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ నేటి తరం మహిళలు తమ సౌందర్యంపట్ల ఎంతో ఉపయోగకరంగా భావించే ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను మండలంలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మారజోడు రాంబాబు,గాదె మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బానోతురంగమ్మ, బిక్కునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవి, నాయకులు మినుముల వెంకటరెడ్డి, మహ్మద్ రషీద్, శ్రవణ్, కొయ్యడ మల్లేష్, రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు

*పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల బీజేపీ కార్యాలయంలో జన సంఘ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల అధినయక్షులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్, శాతాపురం మాజీసర్పంచ్ దేవరాజ్, వల్మిడి మాజీ దేవస్థానం డైరెక్టర్ పిట్టల సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయ, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక





మొదటి పేజి తరువాయి..

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వేములవాడలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ, అధికారులతో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా విప్, కలెక్టర్ స్వామి వారి ఆలయానికి వెళ్లగా, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్, కలెక్టర్‌కు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ గతంలో సమీక్షించిన పనులను త్వరగా మొదలు పెట్టి పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు బ్రేక్ దర్శనం ఏర్పాట్లను మొదలు పెట్టాలని, దీని కోసం పనులు పూర్తి చేయాలని విప్ సూచించారు.

**ఆధునిక పద్ధతుల్లో షెడ్లు...** వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతి పాత్రమైన కోడె మొక్కులో కీలకమైన గోవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని విప్ ఆదేశించారు. వందలాది గోవులను సంరక్షించేలా ఆధునిక పద్ధతుల్లో షెడ్లు నిర్మించాలని ఆదేశించారు. అలాగే గోశాల మొత్తం ఫ్లోరింగ్ సిసి చేయించాలని, గోవులకు దాన, పచ్చి గడ్డి పెట్టాలని సూచించారు.

**ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి...** వేములవాడ గుడి చెరువు అభివృద్ధి పనులు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని విప్ ఆదేశించారు. ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్‌లో కొనసాగుతున్న నిర్మాణాలను విప్, కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనుల మ్యాప్‌లు పరిశీలించి, క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.

**నూతన గదుల నిర్మాణం...** రాజరాజేశ్వర స్వామి వారికి భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం నూతన వసతి గృహాలను నిర్మించాలని ఆదేశించారు. గుడి చెరువులో 100 గదుల నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ సమీపంలో గదుల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించి, అందుకు స్థల పరిశీలన చేశారు. పోచమ్మ ఆలయ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

**రెండో బైపాస్‌లో 60 స్టాల్స్...** వేములవాడ రెండో బైపాస్ రోడ్డులో రూ.70లక్షలతో 60 స్లాట్స్ నిర్మించనున్నామని విప్ తెలిపారు. కూరగాయల విక్రేతలకు అనువుగా ఉండేలా ఈ పనులు చేపట్టనున్నామని వివరించారు.

**రోడ్డు విస్తరణ ప్రత్యేక ప్రణాళిక ...** వేములవాడ పట్టణ ప్రజలతోపాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జీతోపాటు బ్రిడ్జీ నుంచి గుడి ముందర వరకు మొదటి ఫేజ్‌లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సూచించారు. రోడ్డు విస్తరణతోపాటు మూలవాగుపై బ్రిడ్జీ నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు.

**మురుగు నీరు చేరకుండా చర్యలు ...** వేములవాడ గుడి చెరువు, మూలవాగులో పట్టణంలోని మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని విప్ సూచించారు. చెక్కపల్లి క్రాస్ రోడ్డు, రెండో బైపాస్ రోడ్డులోని పార్క్ వద్ద మూలవాగులో కలుస్తున్న మురుగునీటిని విప్, కలెక్టర్, అధికారులు పరిశీలించారు. పిల్ల కాలువల ద్వారా గుడి చెరువులో మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ఎస్‌టిపి ప్లాంట్ నిర్మించి, నీటిని శుద్ధి చేసి వదలాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఈఓ రామకృష్ణ, ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు మీద ఒట్టుకు మంత్రి పొన్నం సిద్ధమా... క్షమాపణకు నేను సిద్ధం

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** వెంకటేశ్వర స్వామి మీద ఒట్టుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్ధమా... నేను క్షమాపణకు సిద్ధం అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే అవ్వ, తాతలకు పింఛను రెండు వేల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చెప్పాడని, పింఛన్లపై ఆధారపడిన అవ్వ, తాతలకు మూడు నెలల నుంచి పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదని, వారి ఉసురు నీకు తాకుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఫ్లై యాష్ స్కాంలో మంత్రి పొన్నం ప్రభాకర్ డబ్బులు తీసుకోలేదని అపోలో వెంకటేశ్వర స్వామి మీద ఒట్టేసి చెబితే బహిరంగ క్షమాపణకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. బుధవారం 11 గంటలకు అపోలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వస్తానని, మంత్రి పొన్నం కూడా అక్కడికి రావాలని, ఫ్లై యాష్ స్కాంలో డబ్బులు తీసుకోకుంటే వచ్చి దేవుడు సాక్షిగా ప్రమాణం చేయాలని అన్నారు. ఒకవేళ బుధవారం వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రాకుంటే అదే సమయంలో మీడియా సాక్షిగా మరికొన్ని నిజాలు బయటపెడతానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గెలిచిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను చెక్కులు పంపిణీ చేయకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. జీవో నెంబర్ (18), 2016 ప్రకారం చెక్కులు పంపిణీకి ఎమ్మెల్యేకే పూర్తి అధికారం ఉందని ఆయన అన్నారు. చెక్కుల పంపిణీ చేయాలని ఎమ్మార్వోలకు ఇప్పటికే సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేసినప్పటికి మంత్రి పొన్నం ప్రభాకర్ సమయం ఇవ్వాలంటూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. హుజురాబాద్‌కు వచ్చిన 381 చెక్కులను ఎందుకు పంచనివ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తితే చూస్తూ ఊరుకోనని హుజురాబాద్ ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తానని ఆయన హెచ్చరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కి నాపైన ఏదైనా కోపం ఉంటే నా మీద తీర్చుకోవాలి... తప్పా ప్రజల మీద కాదన్నారు. ఈనెల 27వ తారీకు వరకు చెక్కుల సమయం ముగుస్తున్నప్పటికి ఎందుకు పంచడం లేదో చెప్పాలని అన్నారు. కలెక్టర్ నుంచి మొదలుకొని కిందిస్థాయి అధికారుల వరకు పద్ధతి ప్రకారం నడుచుకోవాలని, లేని యెడల ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన అధికారులకు సంబంధించిన బ్లాక్ బుక్‌ను ప్రిపేర్ చేశామని, ప్రస్తుతం తప్పించుకున్నప్పటికి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు అధికారులు ఇబ్బంది ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. గతంలో కూడా చెక్కుల పంపిణీ విషయంలో మంత్రి మాటలు విన్న అధికారుల పరిస్థితి ఏమైందో గమనించుకోవాలని అన్నారు. చెక్కుల పంపిణీలో అవినీతికి పాల్పడిన అధికారులు జైలుకు పోయిన సంఘటన గుర్తుంచుకోవాలని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజకవర్గాల్లో వాళ్ళే చెక్కుల పంపిణీ చేసుకున్నప్పుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గెలిచిన మేము చెక్కులు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. మమ్మల్నీ కూడా ప్రజలే ఓట్లు వేసి గెలిపించుకున్నారు కదా అని అన్నారు. చెక్కులు పంపిణీ విషయంలో మాకు ప్రాధాన్యత ఇవ్వకుంటే సంబంధిత అధికారులను పార్టీ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేస్తామని ఆయన అన్నారు. చెక్కుల పంపిణీ విషయంలో మంత్రి అధికారులను బెదిరిస్తున్న ఆడియోను కూడా మీడియా ముందు ఉంచామన్నారు. ఫ్లై యాష్ స్కాంలో కౌశిక్ రెడ్డికి, సంతోష్ రావు, టీ న్యూస్, నమస్తే తెలంగాణకు నోటీస్ పంపించామని చెబితే సరిపోదని, అక్రమ దందాలకు లీగల్ నోటీసులు పంపించామని సర్దిచెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. మీరు పంపించిన లీగల్ నోటీసులకు మా లీగల్ సెల్ నుంచే సమాధానం వస్తుందన్నారు. ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఒకటే సవాల్ విసురుతున్నాను అని, ఓవర్ లోడ్ లారీలో పోవచ్చా సమాధానం చెప్పాలని అన్నారు. లారీలో 32 టన్నుల యాష్ పోవాల్సి ఉంటే 80 టన్నులు ఎలా పోతుందో సమాధానం చెప్పాలని అన్నారు. ఎమ్మెల్యేగా ఉండి లైవ్ లో లారీలను పట్టుకొని స్కాం బయటపెట్టినప్పటికి లారీలు అలానే యాష్ తరలించడం వెనుక అంతర్యం ఏమిటని అన్నారు. కొంత మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ విడిచి వేరే పార్టీలోకి వెళ్తున్నారని, బిఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదని ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఒకరిద్దరు ఎమ్మెల్యేలు పోయిన పార్టీకి వచ్చిన నష్టమేమి లేదని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తప్పకుండా వస్తుందని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని వీడిపోయిన ఏ ఒక్క నాయకుని కూడా తిరిగి పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని అన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే బిఆర్ఎస్ క్యాడరే పటిష్టంగా ఉందని, తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరం కార్యకర్తలలాగ కష్టపడతామని అన్నారు. పదేళ్ళ కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగలేదని చెప్పే దమ్ము ఎవరికైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో కాంగ్రెస్, బిజెపి పాలిత ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్రం కంటే ఏదైనా రాష్ట్రం అభివృద్ధిలో ఉందా చెప్పాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న ఆలయంలో భక్తుల సందడి



**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం జాతర దినం కావడంతో భక్తులు, ఇతర రాష్ట్రాల నుండి అలాగే తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి అధిక సంఖ్యలో వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అభిషేకాలు, అర్చనలు, పట్నాలు, బోనాలు, పుట్టు వెంట్రుకలు, కోడేను కట్టుట అదే విధంగా భక్తులు కావడి కుండడలో బెల్లం శాఖ, చల్ల, అలాగే గుమ్మడి కాయలు వారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీతో నిండిపోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఆలయ అధికారులు, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

### 150 కోట్ల రూపాయల వ్యయంతో

# అభివృద్ధి పనులు

మొదటి పేజి తరువాయి...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ఇప్పటికే సుమారు వంద కోట్లరూపాయల నిధులు వెచ్చించి, పట్టణ అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న లక్ష్మినగర్ ఏరియాలో నాలుగు వ్యాపార బజార్లను కలిపి 30 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్ల వెడల్పు కార్యక్రమంతోపాటు సెంటర్ లైటింగ్ సిస్టంతో సుందరంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన చెప్పారు. అలాగే పట్టణంలోని ప్రధాన రోడ్ల నిర్మాణం కోసం 10 కోటుల , ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలు వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మంచి నీటి సరఫరా కోసం 5 కోట్ల రూపాయలు, పట్టణంలో కొన్ని జంక్షన్ల నిర్మాణం కోసం 2 కోట్ల రూపాయలు, పండ్ల మార్కెట్ కోసం 4 కోట్లు, మహిళ్యా సంఘాల భవనాల నిర్మాణం కోసం 2 కోట్ల రూపాయలు, స్లేటర్ హౌస్ నిర్మాణం కోసం 3 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో సెంటర్ లైటింగ్ కోసం 10 కోట్ల రూపాయలు, కార్మిక వీధులలో 5 కోట్లతో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం, 22 కోట్ల రూపాయలతో ఫిల్టర్ బెడ్ నిర్మాణంతోపాటు అనేక నిర్మాణాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయించి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం మరిన్ని నిధులు సమీకరించి, రామగుండం ప్రాంతంను అధునాతనంగా నిర్మిస్తామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, కొలిపాక సుజాత, ముస్తాఫా, బాలరాజ్‌కుమార్, కాల్వ లింగస్వామి, మారెల్లి రాజిరెడ్డి, తిప్పారపు శ్రీనివాస్ తదితరులున్నారు.

